నందికొండ ప్రాజెక్టు
షట్లు, ఆంధ్ర, హైదరాబాద్
ప్రభుత్వాల ధోరణి

ఆంధ్రపత్రిక

24-5-54
పబ్లిక్ ఆలీకమిషన్‌కు
సంయుక్త నివేదికలు:
కార్యవర్గ అనుమతి
కోరిక

300411

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 52 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 24-5-1954 Reg. No.M. 1118 4 పేజీలు రెం 1 అణా.

ప్రతి తాలూకాకు, మున్సిపాలిటీకి విడి విడిగా విద్యాసంఘాలు

గ్రామపంచాయతీల ద్వారా ప్రజలకు సత్వర న్యాయనిర్వహణ సౌకర్యాలు చేకూర్చాలని అఖిలభారత కాంగ్రెస్ అధిష్ఠానవర్గ నిర్ణయం: కమిటీ నియామకం

భూమి సమస్యలు అజ్మీర్ సభకు వాయిదా

న్యూఢిల్లీ, మే 23: దేశంలో పంచాయతీ సంఘాలను ముఖ్యంగా న్యాయవిచారణకు పంచాయతీలను అభివృద్ధి చేయటం అవసరమని కాంగ్రెస్ కార్యవర్గం నేటి తీర్మానంలో సూచించింది. కార్యవర్గపు రెండురోజుల సమావేశం నేటి మధ్యాహ్నంతో ముగిసింది.

దేశంలో వివిధ ప్రాంతాల్లోను పంచాయతీల పద్ధతి క్రమక్రమంగా అమలు జరుగుతున్నందుకు కార్యవర్గం సంతృప్తిని వెల్లడించి అది భారత ప్రాచీన సాంప్రదాయాలకు అనుగుణమయినదని ఉద్ఘాటించింది. న్యాయ విచారణకు పంచాయతీలను ఏర్పరచటంవల్ల కోర్టులకు పనిలేనట్లయేకాక, చిన్న చిన్న వ్యవహారాల్లో రతుణ న్యాయాన్ని నిర్దేశించటం సాధ్యమవుతుందనీ వివరించింది.

సమావేశం భూమి అమరకవిధానం, గరిష్ఠకమతాల నిర్ణయం, కౌలుపద్ధతి నైరా కౌలుపద్ధతి మొదలైన అంశాలపై చర్చించింది. ఈ విషయమై నిర్ణయం అజ్మీర్ సమావేశంలో జరుగుతుంది.

దేశమంతటా పంచాయతీల విస్తరణ సమస్యపై పరిశీలించేనిమిత్తం కార్యవర్గం డా॥ కటజూ, జగ్జీవనరాం, గుల్జారీలాల్ నందా, గ్యాని గుర్ముఖ్ సింగ్ ముసాఫిర్ కేశవదేవ్ మాలవియా, శ్రీ మన్నారాయణ్ అగర్వాల్ గార్లతో ఒక సంఘాన్ని కార్యవర్గం నియమించింది.

12 కోట్ల రూపాయలవరకూ ఉన్న గాంధీ స్మారకనిధి వినియోగించే విషయంకూడా కార్యవర్గం చర్చించింది. ప్రస్తుతం ఇది టారిఫ్‌కే పడి ఉన్నది.

ఇండోచైనాకు సేనల రవాణా

హనోయ్, మే 22: ఇండోచైనాకు ఆయుధాలనూ, సైనికులనూ తీసుకుని వెళ్లే విమానాలను ఈజిప్టు మీదుగా వెళ్లనివ్వాలన్న అమెరికా కోరికను ఈజిప్టు నిరాకరించింది. అల్‌గుమూరియా పత్రిక నేడీవార్తను ప్రకటిస్తూ, తటస్థంగా ఉండాలన్న ఈజిప్టు ప్రభుత్వ నిశ్చయమే దీనికి కారణమని తెలియజేసింది.

(యు. పి. ఐ. ఫ్రాన్స్ ప్రెస్)

ఎ. ఐ. సి. సి.

న్యూఢిల్లీ, మే 23: అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం అజ్మేరులో జులై 25, 26 తేదీలలో జరుగుతుందనీ, మొదట ప్రకటించినట్లు 17, 18, 19 తేదీలలో కాదనీ కార్యదర్శి బల్వంతరాయ్ నేడు ప్రకటించారు. కార్యవర్గం అజ్మేరులో జులై 23, 24 తేదీలలో సమావేశమవుతుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవిష్యత్తు

సెనెట్, కౌన్సిల్ సమష్టిసమావేశం

హైదరాబాదు, మే 22: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర పాంతీ విశ్వవిద్యాలయంగా మార్చాలనే విషయమై ప్రభుత్వం నియమించిన ప్రవీణుల సంఘం పరిశీలించవలసిన అంశాలగురించి ఆలోచించి తమఅభిప్రాయం వెల్లడించే నిమిత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటూ, అకడమిక్ కౌన్సిలు సమష్టిగా జూన్ 7-న సమావేశం కానున్నాయి.

కేంద్ర ప్రభుత్వం హైదరాబాదు ప్రభుత్వంతో సంప్రతించే ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర హిందూ విశ్వవిద్యాలయంగా మార్చటానికి నియమించిన సంగతి తెలిసిందే. ఆ నిర్ణయానుసారం ఏ మేరకు చేయాలో తెలుసుకోవటంకోసం ఒక అధికార సంఘాన్ని నియమించింది. అంతేగా, హైదరాబాదు శాసన సభలో ఈ విషయమై జరిగిన చర్చను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పంతేనూ సమగ్రంగా పరిశీలించేందుకు విద్యా ప్రవీణుల సంఘాన్ని కూడా నియమించ వలసిందిగా కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఆ కోరికను మన్నించి అధికార సంఘం కాక మరో ప్రవీణుల సంఘాన్ని కూడా నియమించింది. ఈ సంఘానికి నియోజించిన పరిశీలనాంశాలు ఈ విధంగా వున్నాయి: ఉస్మానియా విశ్వవిద్యాలయనిర్వహణాధికారాలు భవిష్యత్తులో ఎట్లావుండాలి? బోధనాభాషగా హిందీని ప్రవేశపెట్టటం ఎంతవరకూ వాంఛనీయము, ఎంతవరకూ ఆచరణీయమూ, ప్రవేశపెడితే ఎట్లా ఎన్నిదశలలో ప్రవేశపెట్టాలి? హిందీ బోధనాభాష స్థానం పూర్తిగా వహించేవరకునూ, ఆతర్వాతనూ విశ్వవిద్యాలయంలోనూ, కళాశాలల్లోనూ ఇంగ్లీషు ఏ స్థానం వహించాలి? విశ్వవిద్యాలయానికి అనుబంధించివున్నట్టి, దాని అధీనంలోవున్నట్టి కళాశాలల నిర్వహణ భవిష్యత్తులో ఎట్లా వుండాలి? విశ్వవిద్యాలయం ఉర్దూ, తెలుగు, మహారాష్ట్ర, కన్నడభాషలకు ఏవిధంగా ప్రాత్సాహ ప్రోత్సాహాలు కలిగించాలి, భవిష్యత్తులో వీటికి విశ్వవిద్యాలయ కార్యప్రణాళికలో ఏస్థానం వుండాలి?

సెనేట్ సభ్యుడు, శాసన సభలో ప్రతిపక్షాల పక్షనాయకుడు అయిన వి. జి. కేశవాంజే ఇవ్వాళ, రాష్ట్ర భవిష్యత్తే తేలవలసి వుండగా, విశ్వవిద్యాలయం మార్పు విషయం ఎత్తుకోవటం అసందర్భం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ సిఫారసులు వచ్చి రాష్ట్ర స్వరూపం తేలిపోయేవరకూ అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని కట్టిపెట్టాలన్నారు.

నిర్బంధ సైనిక సేవకు సింగపూర్ చైనా విద్యార్థుల ప్రతిఘటన

సింగపూర్, మే 22: నిర్బంధ సైనికసేవను ప్రారంభించి ప్రభుత్వం 2 వేలమందిని చైనా విద్యార్థులు ఇవాళ 2వ రోజున్నూ తిరస్కరించారు.

18 నుంచి 20 సంవత్సరాల [illegible] 10 వేలమంది విద్యార్థులు ఇవాళ ప్రదర్శనలు జరుపుతున్నప్పటికీ మూడవ రోజున కనపడినట్లే సింగపూర్ పోలీసులకు హెచ్చరిక చేయబడింది.

వయ్యేమంది విద్యార్థులు కేవలం రిజిస్టరు చేసుకోవడానికి నిరాకరించగా, తమకు సహాయపడవలసిన కోరారు.

మందర్ రోడ్డు పాఠశాలలో, [illegible] సహాయపడవలసిన ప్రభుత్వం హామీనిచ్చింది.

దిసెంబిసెంట్ కృతగ్రంథుల సమస్య

హాంకాంగ్, మే 23: [illegible] ఉపన్యాసకుడు [illegible] నిరాకరించారు.

పంచాయతీ సభ్యులకు, కౌన్సిలర్లకు, మాజీ ఉపాధ్యాయులకు సభ్యత్వం

ప్రాథమిక విద్యావ్యాప్తికి సిఫార్సులు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

వాల్తేరు, మే 24: రాష్ట్రంలో ప్రాథమిక విద్యను అభివృద్ధిచెయ్యడానికిగాను ప్రాథమిక విద్యాపరిశీలక సంఘం వారు మొత్తం 80 సిఫార్సులు చేశారు. ఈ నివేదికను నేడే శాసనసభకు అందచేస్తారు. సభ్యులు కోరే పక్షంలో ఈ సిఫార్సుల నుంచి కొన్నింటిపై అసెంబ్లీలో చర్చ జరిగితే జరగవచ్చు. ఈ సిఫార్సుల ప్రకారం ప్రతి తాలూకాలోనూ తాలూకా విద్యాసంఘాలు ఏర్పడి పనిచేస్తుంటవి.

ఈసంఘంవారు చేసిన సిఫార్సులు ఇవి:

(1) ప్రతితాలూకాలోనూ మునిసిపల్ ప్రాంతాలలోవున్న పాఠశాలలు వినా మిగతా పాఠశాలలన్నింటినీ తాలూకా విద్యాసంఘానికి అప్పగించాలి. గ్రామపంచాయతీల ప్రతినిధులు విద్యావేత్తలూ, శాసన సభ్యులూ, ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసే విశ్రాంతి తీసుకొంటున్న ఉపాధ్యాయుల ప్రతినిధులూ, సభ్యులుగా స్కూళ్ల సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు కార్యదర్శిగా యీతాలూకా విద్యాసంఘాలను ఏర్పాటుచెయ్యాలి. (2) ప్రతిగ్రామంలోనూ గ్రామస్థులూ, గ్రామపంచాయతీ ప్రతినిధులతో గ్రామ పాఠశాల కమిటీని ఏర్పాటు చెయ్యాలి. (3) ప్రస్తుతంవున్న ఎయిడెడు పాఠశాలలోసహా మున్సిపల్ ప్రాంతాలలోని పాఠశాలలన్నింటి నిర్వహణకుగాను పురపాలక సంఘాధ్యక్షుడు, కమిషనరు, కౌన్సిలు ఎన్నుకొన్న ఇద్దరు కౌన్సిలర్లూ, ప్రభుత్వం నామినేట్ చేసే ఇద్దరు ఆప్రాంతనివాసులతో-వీరిలో ఒకవిద్యావేత్త, మరో శాసన సభ్యుడూ వుండాలి- మున్సిపల్ విద్యాసంఘాన్ని యేర్పాటుచెయ్యాలి.

(7) మున్సిపల్ ప్రాంతాలన్నిటిలోనూ, పెద్ద గ్రామాలలోనూ ఏ పాఠశాలలోనూ 200 మందికి తక్కువ కాకుండా 500 మందికి మించకుండా పిల్లలుండాలి. (6) మా ఈ నిబంధనలో పేర్కొనబడిన పరతులుమేరకు సంతృప్తికరంగా పనిచేస్తున్న కొద్దిపాఠశాలలేగాక, ఆయా వ్యక్తులుగాని, విద్యావ్యాప్తికి ప్రత్యేకంగా యేర్పడ్డ సంఘాలుగాని యికముందుకూడా ఆయా వ్యక్తులూ, సంస్థలే నిర్వహించడానికి అనుమతించవచ్చు. (7) పైన పేర్కొనబడిన విధంగా సెలకోల్పబడనున్న విద్యాసంఘాలకు లేనుతిమ పాఠశాలలన్నింటినీ ఒప్పగించవలసిందిగా కోరుతూ ఎయిడెడ్ స్కూళ్లన్నింటికీ ప్రభుత్వం వంటనే నోటీసు లివ్వాలి. (8) ఆయా ప్రాంతాలలోని యే పాఠశాలలోనూ కూడా అయిదుసంవత్సరాలకు తక్కువ ఉపాధ్యాయులు లేకుండా వుండ డానికి వీలుగా ఆయా ప్రాంతాలలోని పాఠశాలలన్నింటినీ కలిపివేయడం విద్యాశాఖవారూ, మున్సిపల్ విద్యాసంఘంవారూ చేయవలసిన మొదటిపని. (9) ఆయా తాలూకాలలోని టీచర్ ట్రెయినింగు కూడా ఆయా తాలూకా విద్యాసంఘాలు నియమించాలి. (10) ప్రతి పాఠశాలా కనీసం ఐదు అయిదుగంటలు పనిచేయాలి. పూటకు రెండున్నరగంటల చొప్పున రెండు పూటలా పనిచెయ్యాలి. (11) మొదటి నాలుగు తరగతులలోనూ విద్యాబోధన ఖర్చుగానూ, పనిచేయించేవిభాగానూ ప్రత్యేకంగావుండాలి. (12) అయిదవ తరగతికి సమగ్రమైన అయిదుగంటల విద్యాబోధనవుంటుంది. (13) మొదటి నాలుగు తరగతులలోనూ, విద్యార్థి తల్లిదండ్రులకోరిక ననుసరించి విద్యా

(3 వ పేజీ చూడుడు)

ఉపాధ్యాయుల స్వతంత్ర భావాలు

ప్రపంచ కార్మికసంస్థ ఉపసంఘ తీర్మానం

జినీవా, మే 22: రాజకీయాల విషయంలో స్వతంత్రాభిప్రాయాలు కలిగి వుండే హక్కు ఉపాధ్యాయులకు ఉందా లనీ, వారి విశ్వాసాల గురించనీ, అంతరంగిక జీవితంగురించీ అయితేవారు విదారణలు జరపటం కూడదనీ అంతర్జాతీయ కార్మికవ్యవస్థకు చెందిన ఒక సంఘంవారు నేడు తీర్మానించారు. ఈ సంఘంలో 20 దేశాల ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. ఉపాధ్యాయులు 'లింగ, జాతి, వర్ణ, నిష్పాక్షిక, అభిప్రాయాలు' ఆధారంగా వివక్షతకు గురికారాదని తీర్మానంలో వున్నది.

రైల్వే లెవెల్ క్రాసింగులు, ఓవర్ బ్రిడ్జీల నిర్మాణంలో స్థానిక సంస్థల వాటాకు ఋణసహాయం

—కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 22: దేశవ్యాప్తంగా, అవసరమైన స్థలాలలో రైల్వే లెవెల్ క్రాసింగులకు అండర్ బిడ్జీలుగాని, ఓవర్ బ్రిడ్జీలుగాని నిర్మించడానికి అయేఖర్చులో ఆయా రాష్ట్రాలలోని స్థానిక సంస్థలు తమవాటా చెల్లించడానికి సహాయంగా సుమారు 50 లక్షల రూ॥ల ఋణాలుగా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఏడూ పైఏడూ, రాష్ట్రప్రభుత్వాలద్వారా ఈ ఋణాలు ఇవ్వబడతాయి. వీటి నితిరి 30 సం॥ లలో చెల్లించివేయాలి.

చాలాచోట్ల ఈ రైల్వే లెవెల్ క్రాసింగ్‌లవల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతున్నదనీ, ప్రమాదాలు జరుగుతున్నాయనీ ఫిర్యాదులు వచ్చినందువల్ల ఈ చర్య తీసుకోవలసి వచ్చుతున్నది.

రైల్వే నిబంధనల ప్రకారం లెవెల్ క్రాసింగుకు ఓవర్‌బ్రిడ్జీ లేదా అండర్ బ్రిడ్జీలు కట్టడానికయే ఖర్చుని రైల్వేవారూ, ఆయా ప్రాంతాల స్థానిక సంస్థలూ భరించాలి కాబట్టి, ఏటికు స్తోమతులేని స్థానిక సంస్థలకే ఈ ఋణాలు ఇవ్వబడతాయి.

ఈ విషయమై కేంద్రం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాస్తుంది.

పంచవర్ష ప్రణాళికలో స్థానిక సంఘాలకు సహాయంగా కేటాయించిన మొత్తంనుండి ఈ ఋణాలు ఇవ్వబడుతాయి. ఋణాలు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇచ్చినా, పథకాలు కేంద్రం ఆమోదించాలి.

తటస్థ రాజ్యాల సంఘం తోడ్పాటుతో కొరియా అంతటా ఎన్నికలు

జినీవాసభలో చైనా ప్రతిపాదన

సమితి పర్యవేక్షణ పనికిరాదని స్పష్టీకరణ

జినీవా, మే 22: కొరియా ఏకీకరణపై నేడు జినీవా సమావేశంలో రెండు ప్రతిపాదనలు చేయబడినవి. ఉభయ కొరియా ప్రభుత్వాలు కలిసి ఎన్నికలు జరిపించటానికి తోడ్పడేనిమిత్తం ఒక తటస్థరాజ్యాల సంఘాన్ని నెలకొల్పాలనీ, ఈ తటస్థసంఘమే ఎన్నికలపై పర్యవేక్షణ చేయాలనీ, చైనా ప్రధాని చౌయెన్ లే సూచించారు. పర్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఎన్నికలు జరపాలని దక్షిణకొరియా విదేశాంగమంత్రి ప్యూన్ యంగ్‌టాయ్ ఒక ప్రణాళికను ప్రతిపాదించారు.

చౌఎన్‌లే ప్రతిపాదన చాలా ఆశ్చర్యం కలిగించింది. ఉభయకొరియాల పార్లమెంటులకూ సమాన ప్రాతినిధ్యం గల సమిష్టి కమిషన్ ఎన్నికల్ని జరిపించాలని ఉత్తరకొరియా ఏప్రిల్ 27 న చేసిన ప్రతిపాదనను ఈయన సమర్థించారు.

"ఎన్నికలను ఉభయకొరియా పార్లమెంటులకూ సమానప్రాతినిధ్యంగల సమిష్టి కమిషనే నిర్వహించాలి. అందులో సమాన ప్రాతినిధ్యం మేగాని దామాషాను పట్టి ప్రాతినిధ్యం పనికిరాదు. ఈ కమిషన్ ఏర్పాట్లకు తోడ్పడే నిమిత్తం కొరియాయుద్ధంలో పాల్గొనని తటస్థదేశాల సంఘాన్ని నియమించాలి. ఆ తటస్థ సంఘమే ఎన్నికలపై పర్యవేక్షణం జరపాలి.

ఎన్నికలపై సమితి పర్యవేక్షణ పనికిరాదు. సమితి కొరియాయుద్ధంలోని ప్రత్యర్థి పక్షాల్లో ఒకటి. కొరియా సమస్యకూడ సమితి చేసిన తీర్మానాలన్నీ పాక్షికంగా తీసుకున్నవే. ఆ తీర్మానాలకు వ్యతిరేకంగా చైనా ఎన్నికలు జరపటానికి అంగీకరించదు. తమకు సభ్యత్వంలేకుండా చేసిన సమయంలో సమితిచేసిన యీ తీర్మానాలను చైనా గుర్తించదు. ఆ తీర్మానాలను పరిష్కరించేటప్పుడు ఉత్తర కొరియాకూడా హాజరుఅయే అవకాశం లేకపోయింది. సమితిలో సవ్యసాచుకు సభ్యత్వాన్ని కోరేహక్కు ఉన్నది.

ఉత్తరకొరియా ప్రతిపాదనలు సబబుగానే ఉన్నవి. అయితే కొరియాకున్న సమస్యలనుంచీ విభజించబడి ఉన్నవనీ, యుద్ధం తీవ్రతనూ అదుపు కలిగించేందుకు సన్నద్ధంచటం అవసరం. ఆ ఉద్దేశాలుకూడా ఒప్పందానికిరావటానికి చేయవలసినంతవరకే? ఉభయ కొరియాలు ఒకరి కొకరు కలుసుకోవటం కష్టం కావచ్చును. అందువల్ల దానిని సామరస్యపరిచేందుకు తటస్థరాజ్యాల సంఘం ఉండాలి. మధ్యరాజ్యాల సమితి ఉన్న కొరియాయుద్ధ పరిస్థితుల పట్ల ఏంకా పరిజ్ఞానం కావలసి ఉన్నది." అని చౌఎన్‌లే వివరించారు.

చైనా సభ్యత్వం విషయమైఅనేక దేశాల వైఖరిని సూచిస్తూ అయన కొలంబో ప్రణాళిక పథకాన్ని ఉపయోగించారు.

ఉత్తర కొరియా సమర్థింపు

[illegible] ప్రతిపాదన

[illegible] కొరియా విదేశాలు మంత్రి [illegible] ప్రకారం [illegible] ఉభయ కొరియాల [illegible] ఎన్నికలను [illegible] ప్రతిపాదించారు.

సమితి కొరియా ప్రతిపాదన

[illegible] కొరియా విదేశాలు మంత్రి [illegible] ప్రకారం [illegible] ఎన్నికలను జరపాలి.

(2) ఈ ప్రణాళిక అమలు జరిగిన ఆరు నెలలకు ఎన్నికలను జరపాలి.

(3) ఎన్నికలు జనాభాను పట్టి దామాషాగా జరగాలి.

(4) ఎన్నికలకు ఒకనెల ముందుగానే విదేశీ సేనలన్నీ ఉపసంహరించబడాలి.

(5) మిత్రరాజ్య బలాల ఉపసంహరణ ఎన్నికల లేదేక ముందే ప్రారంభించ వచ్చును. అయితే ఐక్యకొరియా ప్రభుత్వ అధికారం కొరియా అంతటా అమలు జరిగిందని సమితి నిర్ణయించే వరకూ అని నిష్క్రమించ కూడదు.

(6) ఐక్య ప్రజాస్వామిక కొరియా ఉనికి, స్వాతంత్ర్యాలు ఐక్య రాజ్య సమితి హామీ ఇవ్వాలి.

ఉత్తర కొరియా ప్రతిపాదన వల్ల కొరియా అంతా కమ్యూనిస్టు మయం అవుతుందనీ, దక్షిణ కొరియా రష్యా హామీలను గుర్తించదనీ, అఖిల కొరియా సమిష్టి కమిషన్ అన్నది. కమ్యూనిస్టు ప్రచారసాధనం అవుతుందనే ప్యూన్ యంగ్ టాయ్ వివరించారు.

నేడు దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఎన్నికల అవసరం ప్రస్తావనం చేస్తూ జినీవాసభ ఒకభాగ్యం అని అన్నారు. కమ్యూనిస్టులు అటం యుద్ధానికి సిద్ధపడితేగాని కొత్త వారికి సరిహద్దులు దాటతామని హెచ్చరించాలన్నారు.

తూర్పుబెంగాల్ స్థితి: కరాచీ చర్చలు

కరాచీ, మే 22: పాక్ కేంద్రమంత్రులు, పంజాబ్ వాయవ్య సరిహద్దురాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఇవ్వాళ సింధునదీ జలాల తగాదాగురించిచర్చించారు. అయితే నిర్ణయమేమీ జరుగలేదు.

తర్వాత తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ఫజ్లుల్ హక్ కేంద్ర మంత్రి మండలిని కలుసుకొని తమరాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని, ముఖ్యంగా నారాయణ గంజ్ అల్లర్లనుగురించి వివరించారు. కేంద్ర మంత్రిమండలి సమావేశం రేగంటలపైచిలుకు సేపు జరిగింది.

ఇవ్వాళ పాక్ జుడిషియల్ కార్యవర్గ సమావేశంలో ప్రధాని నారాయణ గంజ్ అల్లర్లగురించి మాట్లాడారు. ఈ విషయమై కార్యవర్గం మళ్ళీ బుధవారం చర్చిస్తుందట.

న్యూఢిల్లీ, మే 22: మధ్యప్రాచ్య దేశాలలోని పాక్ ప్రతినిధులు సమావేశం ఒకటి జూన్ 4 నుంచి 8 వరకూ జరుగుతుందనీ, అప్పుడు వారు చర్చించే జాబితాలో ముఖ్యమైన విషయాలు నూడాన్, సూయెజ్ కాలువ భద్రతలు అనీ తెలిసింది. ఈ సమావేశానికి పాక్ ప్రధాని మహమ్మద్ అలీ అధ్యక్షత వహిస్తారట. ఇరాక్ ఖాన్ కూడా హాజరవుతారట.

కేరళ రాష్ట్రమంతటా 1, 2 ఫారములలో ఉచితవిద్య

[illegible] మే 22: [illegible] 1, 2 ఫారాల విద్య ఉచితంగా [illegible] విద్యార్థులందరికీ ఉచిత విద్యాపథకం [illegible] విధానంలో [illegible] చేస్తుంది. [illegible] ఫారం విద్యార్థులు కూడా ఈ సౌకర్యం [illegible] ప్రభుత్వానికి అయినంగా 26 లక్షల రూపాయలు [illegible] ఉచితంగా నిర్వహిస్తుంది.

ఇంతేగాక రాష్ట్రంలోని అన్ని [illegible] ఉచితంగా [illegible] అని కూడా ప్రకటించబడింది. [illegible] కొచ్చిన్‌లో ఒక విధంగా వుండున్నాయి. [illegible]

రెండుమహాసగరాలు

అమ్మకమునకు సిద్ధముగా నున్నవి!

మూలం: చార్లెస్ డికెన్సు

అనువాదకులు:

శ్రీ తెన్నేటి సూరి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వెలువడిన ఈ రచనను యిప్పుడు గ్రంథరూపంలో అందజేస్తున్నాం.

వెల: రు. 3/-లు. పోస్టుఖర్చు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1

సరికొత్త ఫాషన్‌లో
బంగారు నగలు

సురాజ్‌మల్స్

60 ఏండ్లకు పైగా పేరు పొందిన నగల వర్తకులు

313. ఎస్‌ప్లనేడ్ మద్రాసు.

వ్యాపారకాలము: ఉ 8 గం: మొదలు-సా 6 గం: వరకు.

ఉద్యోగ వార్తలు

కర్నూలు, మే 21: ఆంధ్రరాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు కార్యాలయంలో రెండవ గ్రేడ్ సెక్రటరీ షేక్ అజీజ్ గారికి అరవై రోజులు సెలవు మంజూరయింది.

గుంటూరు జిల్లా వైద్య శాఖాధికారి, హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సూపరింటెండెంటు అయిన డాక్టరు ఆర్. కె. కెట్టూరు చిత్తూరు జిల్లా వైద్య శాఖాధికారిగా బదిలీ అయినారు. చిత్తూరుజిల్లా వైద్య శాఖాధికారి హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సూపరింటెండెంటు అయిన డాక్టరు సి. బి. ఎతిరాజులుగారు గుంటూరుకు బదిలీ అయినారు.

పబ్లిక్ వర్క్సు శాఖనుంచి విద్యుచ్ఛక్తి శాఖకు కేటాయించబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అహమ్మద్ కబీర్ ఖాన్ గారు విద్యుచ్ఛక్తి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా రాయలసీమ సర్కిలు సిస్టమ్‌లో కడప, చిత్తూరు జిల్లాల పనులను చూస్తారు.

విద్యుచ్ఛక్తిశాఖ అసిస్టెంటు ఇంజనీరు ఎస్. సూర్ సింగ్ గారికి ఈ నెల 7వ తేదీనుంచి మరో ముప్పయిరోజుల సెలవు మంజూరయింది.

హైవేస్ శాఖ జూనియరు ఇంజనీరు ఎస్. అబ్దుల్ రహమాన్ గారు తిరిగి హైవేస్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరుగా తాత్కాలికంగా నియమించబడ్డారు. ఇదివరకు ఆనందవలలోనున్న టి. వి. నరసింగరావుగారిని ఆంధ్ర ప్రభుత్వం శేషించిన మద్రాసురాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది.

హైవేస్ శాఖ జూనియర్ ఇంజనీరు కె. రాఘవేంద్రరావుగారు తిరిగి హైవేస్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరుగా తాత్కాలికంగా మొదటి సర్కిల్‌కు నియమించబడారు. ఇదివరకు ఆ పదవిలోవున్న బి. ఎస్. మొహిద్దీన్ గారిని శేషించిన మద్రాసురాష్ట్రానికి పంపించారు.

సెలవు పూర్తిఅయిన తరువాత హైవేస్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీరు తిలక్ బేగ్ గారు కాకినాడలో నిర్మాణ పనుల సర్కిల్‌లో పనిచెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది.

సెలవు పూర్తిఅయిన తరువాత పబ్లిక్ వర్క్సుశాఖ అసిస్టెంట్ యింజనీరు ఎస్. సత్యనారాయణగారు విజయవాడ సర్కిల్‌లో పనిచెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది.

ప్రభుత్వ ఆమోదానికి లోబడి జూనియర్ ఇంజనీరు బి. సీతారామయ్య మైనరు ఇరిగేషన్ శాఖలో ఉద్యోగి టి. భావనారాయణగారలు విజయవాడ సర్కిల్‌లో ఆంధ్ర యింజనీరింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరులుగా తాత్కాలికంగా పనిచెయ్యాలని ఉత్తరువులు ఇవ్వబడినవి.

విద్యుచ్ఛక్తిశాఖ అసిస్టెంట్ ఇంజనీరు జె. సీతారామయ్యగారికి ఈ నెల 7వ తేదీనుంచి మరో ముప్పయిరోజుల సెలవు మంజూరయింది.

సెలవు పూర్తిఅయిన తరువాత యిన్‌కంటాక్సు ఆఫీసరు ఎ. రామమోహనరావుగారు గుంటూరు సర్కిల్‌లో పనిచెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

ముక్తేశ్వరంలోని భారత పశువైద్య పరిశోధనాలయంలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ జిల్లా పశువైద్యాధికారి పి. ఎస్. రాజుగారు, ఆ శిక్షణ పూర్తిఅయిన తరువాత కర్నూలుజిల్లా పశువైద్యాధికారిగా పనిచెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువులిచ్చింది. ఇప్పుడు ఆ ఉద్యోగం లో వున్న ఆర్. వీరాస్వామినాయుడు గారిని కడపకు బదిలీ చేశారు. కడపజిల్లా పశువైద్య శాఖాధికారి ఎమ్. కామేశ్వరరావుగారు పశువైద్యశాఖ అసిస్టెంట్ సర్జనుగా నియమించబడ్డారు.

సెలవు పూర్తిఅయిన తరువాత డా॥ శ్రీమతి పద్మాగారిని బందరు "హౌజ్ క్వార్టర్సు ఆస్పత్రికి ప్రభుత్వం నియమించింది. ఇప్పుడు ఆ ఉద్యోగంలో వున్న డా॥ శ్రీమతి చి. కోమలవల్లి గారిని ప్రభుత్వం అడవి ఆస్పత్రిలో రిజర్వుడ్యూటీకి నియమించింది.

కె. జగన్నాథరావుగారిని జిల్లా మేజస్ట్రేట్ పదవి నుంచి తగ్గించి ఏలూరు స్రిన్సిపాల్ సబార్డినేట్ జడ్జిగా ప్రభుత్వం నియమించింది. ఇప్పుడు ఆ ఉద్యోగంలోవున్న బి. వెంకటరమణగుప్తగారిని ప్రభుత్వం అంతకంటే తక్కువ ఉద్యోగంలో నియమించింది.

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు న్యాయమూర్తి ఎమ్. శ్రీరామమూర్తిగారు నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ జడ్జిగా నియమించబడారు. ఇప్పుడు ఆ ఉద్యోగంలో వుంటున్న పి. మోహనరావు న్యాయమూర్తిని ఏలూరు అడిషనల్ జడ్జిగా ప్రభుత్వం నియమించింది. ఏలూరు అడిషనల్ సబ్ జడ్జి సి. శివరావుగారిని విజయవాడ సబ్ జడ్జిగా ప్రభుత్వం నియమించింది. విజయవాడ సబ్ జడ్జి జ. రామయ్యచౌదరిగారు అమలాపురం సబ్ జడ్జిగా నియమించబడినారు. అమలాపురం సబ్ జడ్జి బి. రాఘవయ్య చౌదరీగారు కర్నూలు సబ్ జడ్జిగానూ, కర్నూలు సబ్ జడ్జి ఆర్. బి. సీతారామారావుగారు గుంటూరు సబ్ జడ్జిగానూ, గుంటూరు సబ్ జడ్జి బి.ఎస్. రామమోహనరావుగారు చిత్తూరు కొత్తకోర్టు అడిషనల్ సబ్ జడ్జిగానూ నియుక్తులయినారు.

జిల్లామున్సిఫ్ బి. వెంకటరమణగుప్తగారు కడప కొత్తకోర్టు సబ్ జడ్జిగా తాత్కాలికంగా నియమించబడ్డారు.

జిల్లామున్సిఫ్ కె. అప్పల నరసయ్యగారు కూడా కడప కొత్తకోర్టు సబ్ జడ్జిగా నియమించబడ్డారు.

జిల్లామున్సిఫ్ కె. వెంకటరంగయ్య విజయవాడ ఫస్టుక్లాస్ అడిషనల్ సబ్ జడ్జిగా తాత్కాలికంగా నియమించబడ్డారు. ఇప్పుడు ఆ ఉద్యోగంలోవున్న వై. సత్యనారాయణగారు నర్సాపురం సబ్ జడ్జిగా బదిలీ అయినారు. నర్సాపురం సబ్ జడ్జి ఖుర్షుమ్మద్ గౌస్ గారు అనంతపురం కొత్తకోర్టు సబ్ జడ్జిగా నియమించబడ్డారు.

శ్రీకాకుళం కొత్తకోర్టు సబ్ జడ్జిగా జిల్లామున్సిఫ్ ఎమ్. సత్యనారాయణగారు తాత్కాలికంగా నియమించబడ్డారు.

జిల్లామున్సిఫ్ బి. కామరాజపంతులుగారు తాత్కాలికంగా నర్సారావుపేట అడిషనల్ సబ్ జడ్జిగా నియమించబడ్డారు. ఇప్పుడా ఉద్యోగంలో వున్న బి. ఆర్. చలపతిరావుగారు తెనాలి కొత్తకోర్టు సబ్ జడ్జిగా బదిలీ అయినారు.

జిల్లామున్సిఫ్ ఎస్. అబ్దుల్ రహమాన్‌గారు విజయవాడ కొత్తకోర్టు రెండవ అడిషనల్ సబ్ జడ్జిగా తాత్కాలికంగా నియమించబడ్డారు.

సహకార సంఘాలశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు జి. సుంద్రశేఖరంగారు చిత్తూరు డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించబడ్డారు. చిత్తూరు డిప్యూటీ రిజిస్ట్రారు జి. నరసింహులుగారు ఇప్పటి ఉద్యోగంతోపాటు అభివృద్ధి శాఖ ప్రత్యేకాధికారి ఉద్యోగం కూడా నిర్వహిస్తారు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీరు ఎస్. సీతారామయ్యగారు కొంపాడు సబ్ డివిజనుకు నియమించబడ్డారు. కొంపాడు సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీరు వి. పుండరీకాక్షరావుగారు ఇప్పటి ఉద్యోగంతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విధులు కూడా నిర్వహిస్తారు.

మూమిడి సుబ్బారాయుడుగారు విజయవాడలోని కృష్ణాబారేజీకి అసిస్టెంట్ ఇంజనీరుగా నియమించబడ్డారు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీరు ఆర్. వాఖుపన్‌గారు గుడివాడ సబ్ డివిజనుకు నియమించబడ్డారు. గుడివాడ అసిస్టెంట్ ఇంజనీరు వి. నరసయ్యచౌదరిగారు సెలవు పూర్తిఅయిన తరువాత నెల్లూరు డివిజనులోని సంగం సబ్ డివిజనుకు నియమించబడినారు. సంగం సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీరు కె. లచ్చారెడ్డి గారికి సెలవు మంజూరయింది.

తాత్కాలిక అసిస్టెంటు ఇంజనీరు ఎస్. జానకిరామన్‌గారు విజయవాడలోని కృష్ణా బారేజ డివిజన్‌కు నియమించబడ్డారు. ఇప్పుడు ఆ ఉద్యోగంలో వున్న ఎ. వి. రాఘవరాజుగారు కృష్ణా సెంట్రల్ డివిజన్ హెడ్ క్వార్టర్సు డివిజనుకు నియమించబడ్డారు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీరు ఎస్. సీతారామయ్యగారు కొంపాడు సబ్ డివిజనుకు నియమించబడ్డారు. కొంపాడు సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీరు వి. పుండరీకాక్షరావుగారు ఇప్పటి ఉద్యోగంతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విధులు కూడా నిర్వహిస్తారు.

మూమిడి సుబ్బారాయుడుగారు విజయవాడలోని కృష్ణాబారేజీకి అసిస్టెంట్ ఇంజనీరుగా నియమించబడ్డారు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీరు ఆర్. వాఖుపన్‌గారు గుడివాడ సబ్ డివిజనుకు నియమించబడ్డారు. గుడివాడ అసిస్టెంట్ ఇంజనీరు వి. నరసయ్యచౌదరిగారు సెలవు పూర్తిఅయిన తరువాత నెల్లూరు డివిజనులోని సంగం సబ్ డివిజనుకు నియమించబడినారు. సంగం సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీరు కె. లచ్చారెడ్డి గారికి సెలవు మంజూరయింది.

తాత్కాలిక అసిస్టెంటు ఇంజనీరు ఎస్. జానకిరామన్‌గారు విజయవాడలోని కృష్ణా బారేజ డివిజన్‌కు నియమించబడ్డారు. ఇప్పుడు ఆ ఉద్యోగంలో వున్న ఎ. వి. రాఘవరాజుగారు కృష్ణా సెంట్రల్ డివిజన్ హెడ్ క్వార్టర్సు డివిజనుకు నియమించబడ్డారు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీరు ఎస్. బోయేశ్వరరావుగారు నందికోట్కూరు కృష్ణాహెడ్వర్క్స్ ప్రాజెక్టు సబ్ డివిజనుకు నియమించబడ్డారు. ఇప్పుడా ఉద్యోగంలో వున్న కొత్తపల్లి రావుగారు అదనపు ఉద్యోగ బాధ్యతలతో నెల్లూరు సబ్ డివిజనుకు నియమించబడ్డారు.

పాతగుంతకల్లులో అగ్ని ప్రమాదము

గుంతకల్లు, మే 20: పాత గుంతకల్లు హరిజన వీధియందు 18 వ తేదీ రాత్రి 14 గుడిసెలు దగ్ధమై పోయినవి. పంచాయితీ ట్రాక్టరు సహాయముతో, మున్సిపల్ సిబ్బందివచ్చి, జ్వాలలను అర్పివేశారు. నష్టము సుమారు 3 వేల రూపాయలు ఈ ఇళ్లుండవని అనుకొంటున్నారు.

అమ్మకమునకు సిద్ధముగా వున్నది!

ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన

THE HUNCHBACK OF NOTRE DAME

నవలకు పుస్తకరూపంలో తెలుగు అనువాదం

"ఘంటారావం"

★ అనువాదకులు: సరారంపూడి సీతారాం ★

(ఆంధ్రపత్రిక-సచిత్ర వారపత్రిక నుండి పునర్ముద్రితం)

వెల రు. 1-8-0.

(పోస్టు ఖర్చులు ప్రత్యేకం)

బిలా కాపీకై నేడే వ్రాయండి.

ఆంధ్ర గ్రంథ మాల,

పోస్టుబాక్సు 212, మద్రాసు - 1.



స్టాకిస్టులు: జి. యస్. రావు & సన్స్, ఎలెక్ట్రికల్ సప్లయర్స్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి. తూర్పు & పశ్చిమగోదావరి జిల్లాలు.

నాణ్యతకు చిహ్నము

అశోకా

వనస్పతి నూరియు

రెండు మార్లు శుద్ధిచేసిన నూనె

అశోకాను ఉపయోగించటవలన మీ వంట చిక్కు లన్నియు తీరును. పైగా, ఇది పోషణకరమైనదగుటచే మీ కుటుంబమును కంతకును మేలుచేయును.

తయారు చేసినవారు

ఈస్టు కోస్టు ఫుడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్

తాడేపల్లి, గుంటూరు జిల్లా.

సోల్ సెలింగ్ ఏజెంట్లు:

లూయీడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్

99, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు

తుంగభద్ర ఎగువ కాలవ

తీర్థానం గురించి నోటీసు

నాత్తేరు, మే 23: తాడిపత్రి శాసన సభ్యుడు చల్లా సుబ్బారాయుడుగారు ఈ క్రింది తీర్మానాన్ని శాసనసభలో ప్రతిపాదించదలచుకొన్నట్లు నోటీసు ఇచ్చారు.

"మొదటి పంచవర్షప్రణాళికలో తుంగభద్ర ఎగువకాలవ నిర్మాణపథకానికి ప్రథమ ప్రాముఖ్యం ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రభుత్వంద్వారా యీ సభవారు భారత ప్రభుత్వానికీ, ప్లానింగుకమిషనుకు సిఫార్సుచేస్తారు. వీలయినంత ఎక్కువప్రాంతానికి ఆ కాలవనీళ్లు ఉపయోగపడేటానికివీలుగా ఆ కాలవద్వారా నాలుగువేల క్యూసెక్కుల నీళ్లు సప్లయిఅయ్యేటట్లు దాని ప్రమాణాన్ని నిర్ణయించవలసిందిగా కూడా ఈ సభ సిఫారుచేస్తున్నది."

కిందటి అనధికార కార్యక్రమ పరిశీలనకు పేటాయించబడిన రోజుకు నిర్ణయించబడిన కార్యక్రమం పూర్తిఅయ్యేవరకుంటూ ఈ తీర్మానం శాసనసభలో రేపు పరిశీలనకు రావచ్చు.

శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

విజయవాడ, మే 17: ఏనాటి నివేదికలు పంపుటతో సరిపుచ్చక, ఆంధ్రప్రభుత్వం తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణం విషయమై సంప్రతింపులు ప్రారంభించాలని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రథమ పంచవర్షప్రణాళికలో కనీసం నందికొండ, గండికోట, తుంగభద్ర ఎగువకాలవలయినా చేర్చించుకుని తక్షణం పని ప్రారంభించాలనీ, యిందుకు ప్రజాసహకారం ఆందోళన సాగించాలనీ యీ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

నెల్లూరులో బస్సుల రిక్షాల నిలిపివేత

బీడీ కార్మికుల సమ్మెపట్ల సానుభూతిగా

నెల్లూరు, మే 23: పట్టణంలో జరుగుచున్న బీడీ కార్మికుల సమ్మెపట్ల సానుభూతిగా 150 బస్సులు, 500 రిక్షాలు నిలిపి వేయబడినవి. ప్రజలు, ముఖ్యంగా యీ పెళ్లిళ్ల కోజుల్లో, దీని మూలంగా చాలా యిబ్బంది పడుతున్నారు.

నిన్న అరెస్టయిన 50 మంది బీడీ కార్మికులలో 29 మందిని మాత్రం కస్టడీలో వుంచారు. తతిమా వారిని 15 మైళ్ళ దూరంలో వదలి పెట్టారు. మోటారు లేబరు యూనియన్ ఉపాధ్యక్షులు, శ్రీ యం. ఎ. అచ్చయ్య, మాధవరావు, కృష్ణయ్య, ఆలప్పగార్లు కస్టడీలో వుంచబడినారు. రాత్రి 20 బీడీ కార్మికులు అరెస్టయినారు. తిరిగి యీ వుదయం వదలి పెట్టబడ్డారు.

ఇవ్వాళటికి సమ్మె ప్రారంభమై 20 వ రోజు. బీడీ కార్మికుల సమ్మె ప్రశాంతంగా వున్నది. (స్వ. వి.)

వెనుకబడిన జాతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

బ్రాడ్డుటూరు మే 20: ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ పతంగి గోవిందరావుగారు యీ విధముగా తెలియచేస్తున్నారు: భారత ప్రభుత్వమువారు నిమ్నజాతులకు, నిమ్నతరగతులకు, ఇతర వెనుకబడిన జాతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు 1954-55 సంవత్సరమునకు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మెట్రిక్యులేషన్‌కు లేక ఎస్. ఎస్. ఎల్. సి. పైన విద్యను గరువు రికగ్నైజు కాబడిన విద్యా సంస్థలకు ఈ స్కాలర్ షిప్పులు వర్తించును. మరియు 1953-54 సంలో స్కాలర్ షిప్పులు పొందియుండి 1954-55 సంలకు పునరుద్ధరింపచేయ దలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులు అందుకు ఉద్దేశింపబడిన నిర్ణీత ఫారములో పంపవలెను. మిగిలిన వారందరు వారి దరఖాస్తులకు కొత్త దరఖాస్తుకు ఉద్దేశింపబడిన ఫారములో పంపవలెను. దరఖాస్తు ఫారములు, ఈ స్కాలర్ షిప్పులకు సంబంధించిన నియమ నిబంధనలు ఉచితముగా కార్యదర్శి, సెడ్యూల్డు కాస్టు, సెడ్యూల్డు ట్రైబ్సు, తదితర బాక్వర్డు క్లాసెస్ స్కాలర్ షిప్పు బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ-2 యీ అడ్రసుకు వ్రాయవలెను. రిన్యూయల్ మరియు కొత్త దరఖాస్తులను వరుసగా కడపటి తేది జూలై, జులయి 15 లోగా దరఖాస్తులు పెట్టకోవలసినదిగా కోరుచున్నాము.

జార్జి అల్లెన్

న్యూఢిల్లీ, మే 22: అమెరికా రాయబారి జార్జి అల్లెన్ ఇవ్వాళ ఇక్కడికి తిరిగివచ్చారు. ఈయన అమెరికాకెళ్లి నెలరోజులుండి, అధ్యక్షులనికీ, కాంగ్రెస్ కమిటీలకూ భారతదేశానికి సహాయంచేసే విషయమై సిఫార్సులు చేశారు. తను ఈ యాత్ర సంతృప్తికరంగా వున్నదని ఆయన ఇవ్వాళ విమానాశ్రయంలో అన్నారు.

క్రీడారంగం

ఇండియాలో క్రికెట్ శిక్షణకు వారెల్ వచ్చే అవకాశం

బొంబాయి, మే 22: భారతప్రభుత్వం ప్రారంభించిన రాజకుమారీ అమృతకౌర్ క్రీడా శిక్షణ కార్యక్రమం కింద ప్రముఖ విదేశీ క్రీడా నిపుణులు ఇండియాలో ఈ ఏడాది శిక్షణ నివ్వగలరని తెలుస్తున్నది. ఈ శిక్షకులను ఎంచుకు సేంగుకు సేమల్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి ఎ. ఎస్. డీ మెల్లో సేడు విమానంలో ఇంగ్లండుకు బయలు దేరారు.

ప్రఖ్యాత లెస్టిండీస్ ఆల్‌రౌండ్ క్రికెట్ యోధుడు వారెల్, ఇంగ్లీష్ క్రికెట్ నిపుణుడు ఎల్. ఫిష్‌లాక్, ప్రపంచ టేబుల్ టెన్నిస్ మాజీ చాంపియన్ విక్టర్ బార్నా మొదలైన వాళ్ళు రావచ్చునని డీ మెల్లో తెలియజేశారు. ప్రపంచ ప్రముఖ ఆల్‌రౌండ్ క్రికెటర్ వినూమంకడ్ను కూడా కనీసం రెండు సంలో పాటయినా శిక్షణ ఇచ్చేందుకు కోరనున్నట్లు ఆయన తెలియజేశారు.

టెన్నిస్‌లో ప్రస్తుతం శిక్షణ ఇస్తున్న రణ్‌బీర్ సింగ్, నూర్ మహమ్మద్‌లతో పాటు జర్మన్ నిపుణుడు నుస్లైస్‌ను కూడా ఆహ్వానించే ప్రయత్నం జరుగుతున్నది. ఇంగ్లండ్ నుంచి ఒక ఫుట్‌బాల్ శిక్షకుడిని పిలిపించటం జరుగుతుంది. ఎథెలిటిక్స్‌లో ప్రస్తుతం ఉన్న జె. ఎస్. రూసోతోపాటుమరొకరిని నియమించటం జరుగుతుంది. శిక్షణ ఏర్పాట్ల కోసం భారత ప్రభుత్వం ఒకలక్ష ఇచ్చి ఉన్నది. మరొక లక్ష ఇవ్వనున్నది.

వల్లభ్‌భాయ్ స్టేడియం (బొంబాయి), నేషనల్ స్టేడియం (ఢిల్లీ)లలో పరికొత్త శిక్షణ పరికరాలు ఏర్పాటు చేయబడినవి.

కోయంబత్తూరులో టెన్నిస్‌బంతుల తయారీ

కోయంబత్తూరు, మే 23: అంతర్జాతీయ టెన్నిస్ బంతులకు సరిపడేట్టుగా టెన్నిస్ బంతులు మొదటిసారిగా భారతదేశంలో తయారయినవి. నాక్ కోరబ్బరు అండ్ ప్లాస్టిక్స్ కంపెనీవారు తయారు చేసిన ఈ బంతులు నేడు ఆలిండియా లాక్ టెన్నిస్ ఎసోసియేషన్ కార్యదర్శి ఎస్. కృష్ణస్వామిగారికి చూపించబడ్డవి. అంతర్జాతీయ టెన్నిస్ సంస్థచే నిర్దేశించ బడ్డపరీక్షలన్నీ ఆ బంతులమీద చేయబడినవి.

ఈ భారతీయ సంస్థకు టెన్నిస్ బంతుల ఉత్పత్తికి 1952 డిసెంబరులో లైసెన్సు ఇవ్వబడ్డది.

బొంబాయి కర్మాగారంలో టాంక్ ప్రేలుడు

ఒక వ్యక్తి మరణం: 5 గురికి గాయాలు

బొంబాయి, మే: 22 బొంబాయి, వడాలాలోని ఒక స్ట్రక్చరల్ ఇంజనీరింగు కర్మాగారంలో నిన్నరాత్రి ఒక హైప్రెషర్ టాంకు పేలిపోయి సంభవించిన ఒక వ్యక్తి మరణించాడు - 5 గురు గాయపడ్డారు.

గాంధీజీ మనుమడు కె. ఆర్. గాంధీ కూడా గాయపడిన వారిలో ఒకడు. ఈయన ఇక్కడ చికిత్స పొందుతున్నాడు.

గాయపడ్డ వారందరూ కె. ఇ. ఎం ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకొంటున్నారు.

వలంటీర్ల విడుదల

కారైకాల్, మే 22: నిన్న అరెస్టు చేయబడిన 14 మంది విలీనోద్యమ వాలంటీర్లలోనూ జాతీయ యువజన కాంగ్రెసు (తిరువత్తుకుడి)కి చెందిన 8 మంది వలంటీర్లనీ, నేతాజీ యువజన సంఘ కార్యదర్శి డి. భాస్కరన్, ఐక్య విలీనోద్యమ సంఘ సభ్యుడు మీనాక్షి సుందరాన్నీ, కాండ్యన్‌నీ ఇవాళ విడుదల చేశారు.

రష్యాకు భారతీయ ప్రొఫెసర్లు, విద్యార్థులు

మాస్కో స్టేట్ విశ్వ విద్యాలయ ఆహ్వానంపై

కలకత్తా, మే 22: భారత విశ్వ విద్యాలయ విద్యార్థులు 20 మందీ, కొందరు ప్రొఫెసర్లూ వచ్చే జూలైనెలలో సోవియట్ యూనియన్ సందర్శించడానికి వెళ్తున్నారు.

మాస్కో స్టేట్ విశ్వ విద్యాలయ ఆహ్వానంపై వీరు అక్కడికి వెళ్తున్నారు. ఇందులో కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఒక ప్రొఫెసరూ ముగ్గురు విద్యార్థులూ ఉంటారు.

ఈ బృందంవారు అక్కడ ఒకనెలరోజులు వుండి అన్నీ చూస్తారు. అక్కడ వీరి కదలు ఖర్చులను మాస్కో స్టేట్ విశ్వవిద్యాలయమే భరిస్తుంది.

ఈ ఆహ్వానాన్ని ఇండియాలోని సోవియట్ రాయబారి కలకత్తా విశ్వవిద్యాలయానికి అందజేశారు. రష్యా-ఇండియా-లమధ్య సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేయడానికే యీ ఆహ్వానం చేయడంలో మాస్కోకేయం అని తమరుగ వివరించారు.

రాష్ట్ర వార్తలు

తిరుపతి

స్వర్ణ ధర్మమండలి అధ్యక్షుడు శ్రీ శంకర జయంతి జరుపబడింది. పండిత కోడూరి వాసుదేవ శాస్త్రులు, రామసుబ్బ శర్మ, టి. పి. వీరరాఘవ శర్మగార్లు ప్రసంగించారు. శ్రీ వీర రాఘవశర్మ అధ్యక్షతతి వహించారు. నూతన సంవత్సరానికి శ్రీ వీరరాఘవ శర్మ అధ్యక్షులుగనూ, వి. యస్. వెంకట నారాయణగారు కార్యదర్శిగనూ ఎన్నుకో బడ్డారు.

బళ్లారి

మల్లపజ్జున వ్యాయామశాల అధ్యక్షుడు భారత్ సేవాదళ శిక్షణ శిబిరం యీనెల 19 న శ్రీ సి. చాందీగారిచే ప్రారంభింప బడినది. శ్రీ పార్థసారథి నివేదిక చదివారు. ఈ శిబిరాన్ని శ్రీ ఐ. యస్. ఎ. రామారావుగారు నిర్వహిస్తున్నారు.

తిర్మాపురం

ఈనెల 17, 18 తేదీలలో సంతకల్లు భారతి సేవాసమాజ్ సభ్యులు తిర్మాపురం గ్రామంలోని శాలి మరమ్మత్తు చేస్తున్న సందర్భంలో శ్రీ కేశవరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడింది. శ్రీయుతులు ఎస్. భీమన్న, బి. ఆర్. లింగం, టి. ఎం. మద్దిలేటయ్య, ఆర్. సుల్తాన్, టి. ప్రాణేశ్వర రావుగారలు సభలో మాట్లాడారు.

అమలాపురం

ఈపట్టణంలో గవర్నమెంటు స్కూలులో 15 వ తేదీన మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కె. కృష్ణమూర్తిగారు వయోజన విద్యాతరగతికి ప్రారంభోత్సవం చేశారు. సీనియర్ అసిస్టెంటు శ్రీ ఎస్. ఆర్. గాంధీగారు తరగతి అధ్యాపకులుగా ఉన్నారు.

విజయనగరం

విజయనగరం పాపు సుబ్బాస్తాల యూనియన్ 10-వ వార్షికోత్సవము డాబాకోట ఆవరణలో శ్రీ పసుమర్తి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన 19-వ తేదీన జరిగినది. అధ్యక్షులు సుబ్బారావుగారు సుబస్తాల విషయమై వుపన్యసించారు. తరువాత కొత్త సంవత్సరమునకు కార్యవర్గము శ్రీ జె. ఎస్. రామారావుగారు అధ్యక్షులుగా, శ్రీ కలగర్ల శ్రీరామమూర్తిగారు వుపాధ్యక్షులుగా, శ్రీ వి. సాంబమూర్తిగారు ప్రధానకార్యదర్శిగా కామేశ్వరరావు జాయంటు కార్యదర్శిగా, సదాశివరావు కోశాధికారిగా, కె. అయోధ్యరామయ్యగారలున్నూ సభ్యులుగా జె. వి. కామేశ్వరరావు, చల్లా అప్పలస్వామి, జి. కృష్ణమూర్తి, చల్లా వీరాస్వామి, యం. జోగారావు, కొల్లా సుందరరావు, డి. బంగార్రాజుగార్లు ఎన్నుకోబడినారు.

సామర్లకోట

నటరాజ జా॥ చాగంటి సన్యాసిరాజాగారికి పురప్రజలచే 16 వ తేదీన సన్మానం జరుపబడింది. శ్రీ డి. వి. సుబ్బారావుగారు అధ్యక్షులుగనూ, శ్రీయుతులు స్థానం నరసింహారావు, బందా కనకలింగేశ్వరరావు, కిళాంబి కృష్ణమాచార్యులుగారలు వక్తలుగనూ, శ్రీమాన్ బింజమూరి రామానుజాచారిగారు ప్రారంభకులుగనూ పాల్గొన్నారు. సన్మానసంఘం తరపున అధ్యక్షులు శ్రీ పోతుల లక్ష్మయ్యగారు రాజుగారినిపుష్పమాలాలంకృతునిజేసి, సన్మానపత్రం సమర్పించారు. సంఘ సభ్యులు శ్రీ గోకిన ధనరాజుగారు చందన, పన్నీరు, శ్రీ యార్లగడ్డ బూపన్నగారు కాశ్మీరుశాలువనూ, శ్రీ పేరిన వెంకటరాజుగారు ఒక పెద్దరజత పుష్పసజ్జనూ బహూకరించి సత్కరించారు. కార్యదర్శి సమయం వీర్రాజుగారి వందనాలతో సభ ముగిసింది.

400 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు

మే 14 న పరీక్షహాలులో ప్రదర్శనలపల్ల ఆంక్ష

కలకత్తా, మే 22: మొన్న మే 14 వ తేదీన, ఇక్కడ జరిగే బి. టి. పరీక్షలకు కూర్చున్న 400 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు కొడీ ప్రదర్శనలు జరిపి, పరీక్షహాలునుంచి బయటికి వెళ్లిపోయినందుకు, ఈ 400 మందీ రెండు సంవత్సరాలవరకూ ఏ విశ్వవిద్యాలయ పరీక్షకూ కూర్చోరాదని ఉత్తరువులు జారీచెయ్యబడ్డాయి.

ఈ అల్లరుల ఫలితంగా పరీక్షరాయకుండా ఆటంక పరచబడిన 57 గురు అభ్యర్థులు కీమాత్రం ఇతర పరీక్షలలో వచ్చిన మార్కులనుబట్టి మే 14 నాటి పరీక్షకు మార్కులు వేస్తారట.

ఈ ప్రదర్శనలలో, తోటి అభ్యర్థులు మీదపడి హింసించిన 7 గురు అభ్యర్థులకి ఇంకా కలిపమైన శిక్షవెయ్యాలని విశ్వవిద్యాలయాధికారులు ఆలోచిస్తున్నారట.

మే 14 వ తేదీన జరిగిన బి. టి. కోర్సు పరీక్షలో, ప్రశ్నలు కఠినంగానూ, అనుస్వరగోచరంగానూ, నిర్ణీత పాఠ్యపుస్తకాల నతిక్రమించి ఉన్నవని ఈ 4 మండలనుంచి అభ్యర్థులూ గోలచేసి జయటికి వెళ్లిపోయారు.

భారతీయ గూఢచారి సమస్య

సోవియెట్ ప్రతినిధితో ఆర్. కె. పట్లేచర్చ

న్యూఢిల్లీ, మే 22: ఇండియాలోని సోవియట్ ప్రతినిధి ఇవాళ భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ ఎస్. ఆర్. కె. పిళ్లైని కలుసుకున్నారు.

బ్రిటన్‌లో రహస్యక గూఢచారిగా పని చేశాడని చెప్పబడుతున్న ఒక భారతీయుడి విషయమై వీరు మాట్లాడారని భావించబడుతున్నది.

ఈ భారతీయుడు (అతని పేరు వెల్లడించబడలేదు) ఒకరహస్యంగా కలిసి, బ్రిటన్‌లో గూఢచారిగా పని చేస్తూ, ఇటీవలలండన్ పోలీసులచే అరెస్టు వేయబడి ఇండియాకి పంపివేయ బడ్డాడు. ఇతడు ప్రస్తుతం ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్నాడని హోంమంత్రి డాక్టరు కట్జూ మొన్న రాజ్యసభలో అ

ఫజల్ అలీ కమిషన్‌కు సంయుక్త నివేదికలు

మహారాష్ట్ర, కర్నాటక కాంగ్రెస్ సంఘాలకు అధిష్ఠానవర్గ ప్రత్యేక అనుమతి

న్యూఢిల్లీ, మే 22 : రాష్ట్ర పునర్వ్యవస్థీకరణసంఘం వారికి మెమోరాండాలు సమర్పించి, ఆ సంఘం యెదుట, ఇతర పార్టీలతో కలిసి తమ అభిప్రాయాలు వెల్లడించడానికై మహారాష్ట్ర, కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు అఖిలభారత కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఇవాళ ప్రత్యేక అనుమతులు యిచ్చింది.

భాషారాష్ట్రాల కోసమని, యితర పార్టీలతో కలిసి కాంగ్రెసువారుకూడా ఆందోళన చెయ్యడం మెమోరాండాలు సమర్పించడం నిషేధిస్తూ క్రిందటిసమావేశంలో కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. ఈ నిషేధం తమ విషయంలో మినహాయించి, మెమోరాండాలు సమర్పించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ, మహారాష్ట్ర, కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు బి. ఎస్. హీలే, ఎస్. నిజలింగప్ప గార్లు తమ సాధకబాధకాలు వివరించుకున్న మీదట పై అనుమతి యివ్వబడింది.

కాంగ్రెసు సభ్యులపై ఈ నిషేధం విధించడం విషయంలో తాముకూడా రిగ్రెట్ అవుతున్నామనీ, అయితే తమపరిస్థితుల దృష్ట్యా తమకు ప్రత్యేక అనుమతులు యివ్వాలనీ, మెమోరాండాలు సమర్పించడం మినహా, ఇతరపార్టీలతో కలిసి తాము ఆందోళన సాగించబోమనీ, విరిద్దరూ విశదం చేశారని, కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ తీర్మానంలో ఇంకా ఈ విధంగా ఉన్నది:

"సంయుక్త మహారాష్ట్ర పరిషత్ కొంతకాలంగా, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ మెమోరాండం తయారు చెయ్యడానికి కృషి చేసింది. ఈ మెమోరాండంతో మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు పూర్తిగా ఏకీభవించింది. అంతా సిద్ధమయ్యాక, ఇపుడు కాంగ్రెసు ఈ విషయంలో కూటబోట్లు చేసుకోడం [illegible] బట్టి, సంయుక్త పరిషత్‌తో [illegible] కాంగ్రెసుకూడా [illegible] సమర్పించడానికి, కమిటీ [illegible] చెప్పడానికి [illegible] ఇవ్వాలని కోరు[illegible] తమ్ మీద, కాంగ్రెసు [illegible] పరిస్థితి [illegible] కాంగ్రెసు నాయకు[illegible] పేర్కొన్నారు.

"కర్నాటక రాష్ట్ర విషయంలో మెమోరాండం తయారుచెయ్యడానికి ఇదివరకే ఒక సంయుక్త సంఘం నెలకొల్పబడి పనిచేసింది. ఇప్పుడు కాంగ్రెసు విడిపోవడం కష్టం కాబట్టి మూడుగూడా ప్రత్యేక అనుమతి ఇవ్వాలని కోరుతున్నామనీ కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు నాయకుడు ఎస్. నిజలింగప్ప గారు కోరారు.

"పై కారణాలదృష్ట్యా ఈ రెండు రాష్ట్రాలకూ మాత్రం సంయుక్తంగా మెమోరాండం సమర్పించడానికి ప్రత్యేక అనుమతి ఇస్తూ, ఈ సందర్భంలో మిగతా కాంగ్రెసు సంఘాలన్నీ నిషేధ ఉత్తరువులను అతిక్రమించవద్దని కోరుతూ తీర్మానించడమైనది."

కాంగ్రెసు సభ్యులు: విదేశ పర్యటనలు

కాంగ్రెసు సభ్యులు సభలూ, సమావేశాలలోనూ, పరిషత్తులలోనూ పాల్గొనటం, విదేశీయుల ఖర్చుపై పర్యటనలు చేయడం గురించి కూడా కేంద్ర కాంగ్రెస్ కార్యవర్గం నేడు చర్చించింది.

అసమానాస్పదమైన కార్యకలాపాలలో కాంగ్రెసు సభ్యులు పాల్గొనరాదనే విషయంలో సభ్యులందరూ ఏకీభావం వహించినట్టు తెలుస్తూంది.

స్థానిక సంఘాలలో కాంగ్రెసు పాల్గొనడం ఎంతవరకూ సముచితమన్న విషయంపైనా చర్చజరిగింది కాని తుదితీర్మానాలు జరగలేదు.

ఉపఎన్నికలపై సమీక్ష

జనరల్ ఎన్నికల తరువాత దేశంలో జరిగిన ఉపఎన్నికల ఫలితాలను నేడు కార్యవర్గం సమీక్షించింది.

లోక్‌సభకు జరిగిన 24 ఉపఎన్నికలలోనూ కాంగ్రెసు స్థానాలు పోగొట్టుకుందని ఈ సమీక్షవల్ల తెలుస్తూంది. ఈ నియోజకవర్గాలలో కాంగ్రెసుకు జనరల్ ఎన్నికలలో 48.7% ఓట్లుకాస్తే దక్కినలానే జరిగిన ఉపఎన్నికలలో 48.8% ఓట్లు వచ్చాయి.

ఇక, రాష్ట్రీయ శాసనసభలకు జరిగిన ఉప ఎన్నికలలో మొత్తం 159 స్థానాలలోనూ కాంగ్రెసు 86 స్థానాలు లభించాయి. జనరల్ ఎన్నికలలో 38.2% ఓట్లు పడ్డే, ఈ ఉప ఎన్నికలలో 46.2% వచ్చాయి.

కాంగ్రెసు కార్యవర్గంవారు తిరిగి సమావేశమై ఆర్థిక విధానంగురించి చర్చిస్తారు.

కైరో, మే 22 : ఈ జిల్లా త్వరలోనే కమ్యూనిస్టు చైనాను చైనాకు న్యాయబద్ధ ప్రభుత్వంగా అల్పరలో చేరుస్తుందని ప్రభుత్వవర్గాలలో సంబంధంగల అల్ అహ్రమ్ పత్రిక నేడు ప్రకటించింది. లెబనాన్‌కూడా ఇట్లాగేఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈడెన్‌తో మీనన్ సమాలోచన

జెనీవా సమావేశ అంశాలపై చర్చలు

కొలంబో, మే 22 : సమితిలో భారత ప్రతినిధిగా వ్యవహరించిన కృష్ణమీనన్ నేడు పారిస్‌లో బ్రిటిష్ విదేశాంగ మంత్రితో రెండు సమావేశాలు జరిపారు. ఈడెన్ పారిస్‌లో గడిపిన కాలంలో సగభాగాన్ని కృష్ణమీనన్‌తోనే గడిపారు. వారు జెనీవా సమావేశాన్ని గురించి, ముఖ్యంగా ఇండోచైనాను గురించీ చర్చించినట్లు తెలుస్తున్నది.

కృష్ణమీనన్ ఇక్కడికి నెటిరాత్రి పారిస్ నుంచి వచ్చారు. ఇక్కడికివచ్చేముందు ఈడెన్‌ను తప్పకుండా కలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ఆయన పారిస్ వెళ్ళి, ఇటువచ్చారు. ఈడెన్ చర్చిల్‌తో సంప్రదించేందుకు నేడే పారిస్ నుంచి లండన్ వెళ్లారు.

జెనీవాలో ఈడెన్ మూలటోవ్ మాలెన్‌లేలను కలుసుకునేందుకు ఏర్పాట్లు జరిగినవి. ఈయన అమెరికా ప్రతినిధి జనరల్ బెడెల్ స్మిత్‌నుకూడా కలుసుకుంటారు.

నేతాజీ కుమార్తెకు 2 లక్షల నిధి

న్యూఢిల్లీ, మే 23: నేతాజీ సుభాస్‌చంద్రబోస్ కుమార్తె అనిటా బోస్ కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ద్రవ్యంనుంచి 2 లక్షల రూపాయలు ట్రస్టునిధిగా ప్రత్యేకించబడినవి.

ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ అంశాన్ని వెలడించారు. ఈ డబ్బు మీదవచ్చే వడ్డీని. ఆమె జీవనానికీ, చదువుకూగాను సెలకొకసారో, మూడుసెలల కొకసారో పంపబడుతుందని ఆయన తెలియజేశారు.

పండితి నెహ్రూ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్. ఈ ట్రస్టును నిర్వహిస్తారు. అనిటా బోసుకు 21 వ సం॥ రాగానే ఆమెకు ఈ ద్రవ్యాన్ని ఇస్తారు. ఆమె లేకపోతే, నేతాజీ ఆస్ట్రియన్ భార్య ఫ్రౌ షెంకెల్‌కు ఇస్తారు.

మరమరాల ఎగుమతికి అనుమతి

న్యూఢిల్లీ, మే 23 : బియ్యంతో తయారుచేసే మరమరాలు, చిర్వా, పోహా మొదలైన సరుకులను మినహాయించి ప్రాంతాలయిన పంజాబ్, పెప్సు, హైదరాబాద్, మధ్యప్రదేశ్ లనుంచి ఇతర ప్రాంతాలకు స్వేచ్ఛగా ఎగుమతి చేసేందుకు అనుమతించటానికి భారత ప్రభుత్వం నేడు నిశ్చయించింది.

అరెస్టయిన కార్మికుల విడుదల

నెల్లూరు, మే 23: ఇక్కడ నిన్న అరెస్టుచేసిన 50 మంది బీడి కార్మికులలోను 21 మందిని వదలివేశారు. మిగతా వాళ్ళను కస్టడీలో ఉంచారు. నిన్న రాత్రి 20 మంది బీడీ కార్మికులను అరెస్టుచేసి యీ ఉదయం వదలివేశారు. (స్వ. వి.)

ఆంధ్ర విద్యార్థి సమ్మేళనం జిల్లా అర్గనైజర్లు

మద్రాసు, మే 19 : ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సమ్మేళనం తరపున యీ దివసువారిని జిల్లా అర్గనైజర్లుగా నియమించినట్లు కార్యదర్శి జె. ఆర్. కె. రెడ్డిగారు వ్రాస్తున్నారు.

అనంతపురం జిల్లా శ్రీ యం. సి. వెంకటస్వామి, జి. వెంకటరమణ గారలు.

నెలంజిల్లా: శ్రీ జె. ఎ. శ్రీనివాసన్.

చిత్తూరు: శ్రీ ఆర్. నంజారెడ్డి, యం. గురవయ్య, వి. లక్ష్మణరెడ్డి గారలు.

ఎగుమతి దిగుమతి వ్యాపారంలో సహకార సంస్థలకు స్థానం

—కేంద్ర వ్యవసాయమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 22 : సహకార సంఘాలకి ఎగుమతి దిగుమతుల వ్యాపారంలో ఉచితస్థానం ఇప్పించడానికి తాను ప్రయత్నిస్తున్నానని కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావ్ దేశముఖ్ నిన్న నిక్కడ జరిగిన పార్లమెంటరీ సహకారోద్యమ పరిశీలన మండలి సమావేశంలో అన్నారు. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఇండియాలో సహకారోద్యమాన్ని ప్రోత్సహించి బలిష్ఠం చేసే నిమిత్తం తగు విధానాలు ఆలోచించడానికి త్వరలోనే వివిధ రాష్ట్రాల మంత్రుల సమావేశం ఏర్పాటు అవుతున్నదని ఆయన తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వం సహకారోద్యమాల ప్రాధాన్యతని గుర్తించినదనీ, ఇటు తైనీకి ఇతోధిక సహాయం చెయ్యమని రాష్ట్రాలను కోరడం జరుగుతుందని ఆయన అన్నారు.

తిరువాతి సహాయమంత్రి డా॥ కట్టూ చర్చ ప్రారంభించేముందు సహకారోద్యమం కేవలం ఋణాలు ఇచ్చేదిగానే కాకుండా, వ్యవసాయం వాణిజ్యం మొదలైన వాటిలోకూడా కృషిచేయడానికి అవకాశం ఇవ్వవలసిన సమయం వచ్చిందని అన్నారు.

సహకారోద్యమ విస్తరణకై మూడు మాలను కోట్ల రూ॥ లను కేంద్రం ప్రత్యేకించాలని పబ్లిక్ సంపదల శాఖ మంత్రి శ్రీ. డి. సూలవ్యా ఉద్ఘాటించారు.

మరో ప్రపంచ సంగ్రామం : ఇండియాకు రస్సెల్ సూచన

న్యూయార్క్, మే 22 : మూడో ప్రపంచయుద్ధంవస్తే రాగల ఫలితాలను గురించి ఇండియా నిష్పక్షపాతమయిన ఒకదర్యాప్తు జరగించాలని బ్రిటిష్ రచయిత బెర్ట్రాండ్ రసెల్ నేడు 'లిబ్రిడ్ డైజెస్ట్' అనే ప్రొటెస్టెంట్ పత్రికలో సూచించారు.

అటువంటి దర్యాప్తు జరగటం వల్ల, ఇంక జరిగే యుద్ధాల్లో ఎటయం ఎవ్వరికీ వుండదని స్పష్టపడుతుందనీ. మరొక యుద్ధంవల్ల చావులు, వినాశనం, అరాచకం, బాధలు అన్నవి. పోరాడిన ప్రతిదేశానికి తప్పవని రచ్చా, అమెరికా ప్రభుత్వాలను తెలియపర్చుదుందని ఆయన వాదించారు.

జాతీయ అభివృద్ధి ఋణాలకు ప్రచారం

నవభారత పునర్నిర్మాణకృషిలో ప్రజా సహకారానికి కాంగ్రెస్ కార్యవర్గవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 22 : కాంగ్రెసు సభ్యులంతా తమ తమ ప్రాంతాలలో అభివృద్ధి ఋణం గురించి విరివిగా ప్రచారంచేసి, దీన్ని జయప్రదం చేయాలని కోరుతూనూ, ఈనవభారత పునర్నిర్మాణ మహాకార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడానికే ఈ ఋణం రూపేణా ప్రజలందరూ సహకారం సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూనూ నేటి మధ్యాహ్నం కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

నేడు ఈకార్యవర్గం రెండుసార్లు సమావేశమై మొత్తం ఎనిమిది గంటల సేపు వివిధవిషయాలు చర్చించి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ, రాజ్యాంగ సవరణలు, అభివృద్ధిఋణం మొదలైన వాటిపై తీర్మానాలు చేసింది. ఈసమావేశంలోనే కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ అంతర్జాతీయ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించారు.

పంచాయతీలు

జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పంచాయతీలు నిర్వహించవలసిన పాత్రగురించికూడా నేడుచర్చ జరిగింది. దీనిపై తీర్మానం రేపటలు వడుతుంది. పరిపాలనా సౌలభ్యంకోసం గ్రామపంచాయతీలను ప్రాతిపదికగా ఏర్పరచుకోవాలనీ, న్యాయశాఖ విడికీకరణకు అవకాశంగా "న్యాయ పంచాయతీలను" కూడా ఏర్పరచాలనీ చాలామందిసభ్యులు నొక్కి చెప్పినట్లు తెలుస్తూంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

ద్వితీయ పంచవర్ష ప్రణాళికరచన క్రిందమెట్టుమీద నుంచి జరగాలన్న విషయంపై జరిగినచర్చలో ఈ ప్రణాళిక నిర్వహణకు అవసరమైన సిబ్బందికి శిక్షణయిచ్చేవిషయం యిప్పటి నుంచీ గట్టిగా ఆలోచించాలనీ గ్రామీణ డాక్టర్లూ, నర్సులూ, ఉపాధ్యాయులూ మొదలైన సిబ్బంది విషయంలో కూడా శ్రద్ధవహించాలనీ పలువురు సభ్యులు మళ్ళీచెప్పారని తెలుస్తుంది.

అభివృద్ధి ఋణప్రణాళిక

అభివృద్ధి ఋణప్రణాళికపై కార్యవర్గ తీర్మానం ఈ విధంగా వుంది.

ఒక జాతి పటిష్టత ఆ దేశపు ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి పైనే ఆధారపడి ఉంటుందనీ ప్రజలు దేశీయ సంపదపై పైనే ఆధారపడి ఉండాలనీ, అందువల్ల ప్రాజెక్టులు కట్టడానికి పరిశ్రమలు వృద్ధిచెయ్యడానికి అవసరమైన డబ్బుని ప్రజల వద్దనుంచి ప్రభుత్వం ఋణాల రూపేణా సేకరించాలనీ, చిన్న మొత్తాల రుణాలు కూడా పుచ్చుకోవాలనీ లోగడ కళ్యాణీ కాంగ్రెసు సమావేశం తీర్మానించింది.

"ఈ తీర్మానం కోరిన ప్రకారం ప్రభుత్వం వంటనే జాతీయ ఋణ ప్రణాళికలూ, చిన్న మొత్తాలుకూడా ఋణంగా ఇవ్వడానికి వీలుగా జాతీయ ప్రణాళిక పర్టిఫికెట్లూ ప్రారంభించినందుకు ఈకమిటీ హర్షిస్తున్నది.

"కాంగ్రెసు సభ్యులూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలూ, ఈఋణప్రణాళికని విరివిగా ప్రచారంచేసి విజయవంతం చెయ్యాలని ఈ కమిటీ కోరుతున్నది.

"ఈ నవభారత పునర్నిర్మాణకార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలూ పాల్గొనాని, ఋణాలిచ్చి దీన్ని జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నది."

డండంలో ఫ్రెంచి, అమెరికన్ విమానాలు?

ప్రధానికి తంతివార్త

కలకత్తా, మే 22: పార్లమెంటు సభ్యుడు భూపేష్‌గుప్తా, బెంగాల్ శాసనసభ్యుడు జ్యోతిబాసుగార్లు ప్రధాని నెహ్రూకు ఇవాళ ఈక్రింది తంతివార్త పంపారు.

శనివారం ఉదయం డండం విమానాశ్రయంలో ఒకఫ్రెంచివిమానంనిగిరి. దీంట్లో మఫీ దుస్తులు ధరించిన 22 మంది సైనికులు ఉన్నారు. ఇది సైగాన్ వెళ్తూ ఇక్కడ ఆగి, ఆ రోజంతా ఇక్కడే ఉండి ఆదివారం బయలుదేరుతూంది.

సైనిక సిబ్బందితో ఉన్న ఒక అమెరికన్ విమానమూ ఆర్. ఎ. ఎఫ్ కాన్‌బెరా జెట్‌విమానాలు రెండూకూడా ఈ విమానాశ్రయంలో ఆగి వెళ్లాయి. ఈ విషయంలో తగిన దర్యాప్తులు జరిపించి ఇటుపై ఇట్టి రాకపోకలు నిషేధించడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది."

ఇండియా ఆర్థికాభివృద్ధి

అమెరికాలో సర్వత్రా ఆసక్తి

కనవరచాలని ఎలన్

న్యూఢిల్లీ, మే 23 : ఇండియా ఆర్థిక రాజకీయ అభివృద్ధిపట్ల, నేటి ప్రపంచ వ్యవహారాలలో ఇండియా పాత్రని అవగాహన చేసుకోవటం పట్లా, అమెరికాలో శాసనసభ్యులు, ఉద్యోగులు, పౌరులూ కూడా ఎంతో ఆసక్తి కనపరచారని ఇండియాలో అమెరికా రాయబారి జార్జి వి. ఎలెన్ ఇవాళ అభిప్రాయపడ్డారు.

ఇండియాకి అమెరికా ఆర్థికసహాయం సిఫారసులు చేసే, నిమిత్తం ఈయన అమెరికాలో మూడువారాలు ఉండి తిరిగి నిన్న నే ఢిల్లీకి చేరుకున్నారు.

రాజధానిలో గృహవసతి

ప్రభుత్వోద్యోగులకు కేటాయింపు పూర్తి

కర్నూలు, మే 20: ఇక్కడ సెక్రటేరియట్ ఉద్యోగులకోసం కట్టిన ఇళ్ళలో 210 ఇళ్లు ఆయా ఉద్యోగులకు కేటాయించడం యీ మధ్యాహ్నంతో పూర్తి అయింది అని ప్రభుత్వ సహాయ కార్యదర్శి శ్రీ సి. [illegible]ం గారు యీవాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈ వారంలో మంచిరోజు చూచి ఆ రోజున, ఉద్యోగస్థులు ఇళ్ళలో ప్రవేశిస్తారు.

నిర్మాణం పూర్తి అయి సిద్ధంగా ఉన్న మిగతా 10 ఇళ్లు కేటాయించడం త్వరలో పూర్తి అవుతుందని గూడా ఆయనచెప్పారు.

ఉద్యోగి అసలు జీతంలో ప్రత్యేక జీతం సహా నూటికి 10 వంతులు గాని, లేక పి. డబ్ల్యు. డి. కోడ్ ప్రకారం నిర్ణీతమైన మొత్తంగా అద్దెక్రింద వసూలు చేయడమూతుందని తెలియజేశారు.

ఇప్పుడు ఎ.బి.శిబిరాల్లో 600 పైగా కుటుంబాలు నివశిస్తున్నవి. ఉద్యోగులు ఖాళీ చేసే జేరాలు, ఆంధ్ర సర్కిల్ పోస్టు టెలిగ్రాఫ్ డైరక్టరేట్‌లోని మూడుశాఖల ఉద్యోగులకు కేటాయింపబడుతవి. ఈ శాఖలు త్వరలో సేమద్రాసునుండి యిక్కడికి బదిలీ అవుతవని తెలుస్తున్నది.

తాలూకా, మున్సిపాల్టీ విద్యాసంఘాలు

(1 వ పేజీ తరువాయి)

బోధన విభాగాని కి మూ ప్రమేయాజ రయ్యే విద్యార్థులకు ఆ విధంగా విద్యబోధించబడుతుంది. (14) నిర్ణయించబడిన సంఖ్యకంటే ఒక పాఠశాలలో దుక్కువుంది విద్యార్థులున్న సమయంలో ఆ పాఠశాలలో షిఫ్టు పద్ధతిని అమలుజరపవచ్చు. (15) ఇకముందు స్కూళ్ళలో ఉపాధ్యాయులను నియమించే సందర్భంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయశిక్షణ పొందిన గ్రామీణ ప్రాంతాలు పొందిన అభ్యర్థులనుమాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి. (16) హయ్యర్ గ్రేడ్ ట్రేయినింగ్ స్కూళ్ళను సెకండరీగ్రేడ్ ట్రేయినింగ్ స్కూళ్లుగా మార్చడానికి 1955 నుంచి చర్యలు తీసుకోవాలి. (17) ఉపాధ్యాయుల శిక్షణాలయాలు గురుకులవాస శిక్షణాలయాలుగా పనిచేసేటట్లు చూడడమే విద్యాశాఖవారి ఆశయమై వుండాలి. (18) ట్రేయినింగ్ స్కూలుకూ అనుబంధంగా అయిదెకరాల పొలమూ మెకానికల్, విద్యుచ్ఛక్తి వర్క్‌షాపులూ, శిక్షణపొందిన పనివారలనూ సమకూర్చాలి. (19) గృహశాస్త్ర విభాగాన్ని ప్రారంభించ వలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభ్యర్థించాలి. (20) ట్రేయినింగ్ స్కూళ్ళలోకి విద్యార్థులను చేర్చుకొనే సందర్భంలో మొదట్లో విభాజిత ప్రణాళిక ప్రకారం స్కూల్ ఫైనల్ తరగతిలో వ్యవసాయం, ఇంజనీరింగు, సంగీతం, గృహశాస్త్రమూ మొదలయిన వాటిని నేర్చుకొన్న విద్యార్థులకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. తుదకు వాటిని నేర్చుకొన్న విద్యార్థులనే ట్రేయినింగు స్కూలులలో చేర్చుకొనడం లక్ష్యంగా రూపొందించాలి. (21) ప్రస్తుతం అమలులోవున్న పాఠశాలలోకంటే ఎక్కువ పాఠశాలల్లో ప్రభుత్వం విభాజిత విద్యావిధానాన్ని అమలు జరపాలి. (22) ఉపాధ్యాయుడు శిక్షణ పొందేటప్పుడు ఆరోగ్య సమస్యలలో శిక్షణ, ప్రథమచికిత్స ఆరోగ్య విధులలో శిక్షణ పొందాలి.

వ్యవసాయం, తోటపని. రెండింటి గురించి బాగా తెలియని వుపాధ్యాయుని ప్రైమరీ పాఠశాలలో నియమించకూడదు.

24. పురుషులకు శిక్షణ యిచ్చే సంస్థలలో ప్రతివానికి నిర్బంధంగా వ్యవసాయం, మరొక వృత్తి నేర్పాలి:

25. స్త్రీలకు శిక్షణ యిచ్చే సంస్థల్లో ప్రతిస్త్రీకి నిర్బంధంగా గృహశాస్త్రం, మరొక వృత్తి నేర్పాలి.

26. ప్రతివృత్తికి ఒక ప్రమాణాన్ని నిర్ణయించి, కనీస ప్రమాణాన్నందుకోలేని వారిని పబ్లిక్ పరీక్షలో తప్పిన వారుగా పరిగణించాలి.

27. వ్యవసాయం, తోటపనిలో ప్రాక్టికల్ శిక్షణ యిచ్చేందుకు ఉపాధ్యాయ శిక్షణ యిచ్చే ప్రతి సంస్థకూ ఎకరాల స్థలం కలిగి వుండాలి.

28. తాలూకా లేక మున్సిపల్ విద్యాకమిటీల మేనేజిమెంట్ క్రింద పనిచేసే ఉపాధ్యాయులందరికీ వేతనాల స్కేలు ఒకే మోస్తరుగా వుండాలి.

30 (అ) లోయర్ ఎలిమెంటరీ వుపాధ్యాయులకు రు. 25/- లు ఖచ్చితమైన జీతం యివ్వవచ్చు.

(ఆ) హయ్యరు ఎలిమెంటరీ గ్రేడ్ వుపాధ్యాయులవేతనాల స్కేలు 35-1-50 లో వుండవచ్చును.

(ఇ) మాధ్యమిక, కాలేజి గ్రేడ్ వుపాధ్యాయులకు రు. 45-3-60-2-90 స్కేలు వుండవచ్చును.

31. విద్యార్థుల సంఖ్య 151-250 మధ్య వున్నప్పుడు ఆ స్కూలు ప్రధానోపాధ్యాయునికి సెలవు రు. 3 లు అలవెన్సు యివ్వవచ్చు, సంఖ్య 250 కి మించితే, రు. 5 లు అలవెన్సు యివ్వవచ్చు.

32. సెకండరీ స్కూళ్లలో ఐదవ ఫారం క్లాసులు కొన్ని సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు ప్రధానోపాధ్యాయుల వద్దనుంచి సర్టిఫికెట్లు పొంది యుండిన పిల్లలను ఎట్ట పరీక్ష లేకుండ సెకండరీ స్కూళ్లలో ఒకటవ ఫారంలో చేర్చుకోవాలి.

33. హయ్యరు ఎలిమెంటరీ స్కూళ్లను లోయరు ఎలిమెంటరీ స్కూళ్లుగా మార్చుటకు క్రమేణీ చర్యలు తీసుకోవాలి.

34. వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హతగల పిల్లలకు మధ్యాహ్న భోజనం, పుచితంగా పుస్తకాలు, పలకలు, సమకూర్చేందుకు చర్యలు గైకొనాలి.

35. మధ్యకాలంలో అన్ని హయ్యరు ఎలిమెంటరీ స్కూళ్లలో ఇంగ్లీషు నిర్బంధం గావించాలి.

36. కనీసం మూడు వర్నరీస్కూలు వుపాధ్యాయ శిక్షణ సంస్థలను ప్రభుత్వం ప్రారంభించాలి. ఈ మూడింటికీ నర్సరీస్కూళ్లుకూడా చేర్చివుండాలి

37. 6-12 సం॥ల మధ్య వయసుగల పిల్లలను చేర్చుకునే సందర్భంలో లెక్కలు సేకరించినప్పుడు ప్రయివేట్ స్కూళ్ల పిల్లలనుకూడ లెక్కలోకి తీసుకోవాలి.

38. ప్రతితాలూకాలోను రోలింగు ఫీల్డు వుండాలి. ప్రతి సంవత్సరంకూడ ఎక్కువమందిని చేర్చుకున్న తాలూకాకు తగు గుర్తింపు యిచ్చేందుకుగాను యీ ఫీల్డు వుండాలి.

39. ప్రతిజిల్లాకు ఒకరోలింగు ఫీల్డు వుండాలి.

40. 100 కి 85 లేక 90 వంతుల పిల్లలు చేర్చుకొన్నప్పుడు నిర్బంధ నిబంధనలు తీవ్రంగా అమలుపరచాలి.

41. ఒచ్చే 10 సంవత్సరాలలోగా ఏ స్కూలుకూడ అసౌకర్యాలుగల భవనంలో వుండకుండా వుండేట్లు డిపార్టుమెంటువారు పథకం నిర్మాయించాలి.

42. విద్యాశాఖ డైరెక్టరు కంట్రోలు క్రింద ప్రతి జిల్లాకు ఒక వోవరుసీరును ప్రతి తాలూకాకు ఒక మేస్త్రీని నియమింపవచ్చును.

43. ప్రతి ప్రైమరీ స్కూలుకు కనీసం ఒకఎకరం భూమివుండాలి.

44. ప్రతి ప్రైమరీ స్కూలుకు కనీసం పరికరాలు అనగా జంపింగు బోర్డు, స్లయిడింగుబోర్డు మున్నగునవి సరఫరా చెయ్యాలి.

45. ప్రైమరీ విద్య, ప్రత్యేక విద్యతో కమ్యూనిటీప్రాజెక్టు జాతీయ వికాస విస్తరణ ప్రణాళికలకు దగ్గర సంబంధముండాలి.

46. 300-500 జనాభాగల గ్రామాల్లో ఒకే వుపాధ్యాయుడు వుండే పాఠశాలలు స్థాపించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

47. మూడువందలకు తక్కువ జనాభాగల దగ్గిరగ్రామాలుండే రెండు గ్రామాలలో పాఠశాలలు నెలకొల్పవచ్చు. ఇలా అయితే, ఉదయం రెండున్నర గంటలు ఒకే స్కూలులో, సాయంత్రం రెండున్నర గంటలు మరొక స్కూలులో వుపాధ్యాయుడు పని చేయవచ్చు.

48 ఉపాధ్యాయుల ఇన్‌స్పెక్టర్లు అన్ని విద్యాకమిటీలు బాలికలను ఎక్కువగా చేర్చుకునేందుకు తీవ్ర కృషి చేయాలి.

(49) ప్రైమరీ పాఠశాలోపాధ్యాయులలో కనీసం నూటికియాభయిమంది అయినా మహిళలు ఉండేటట్లు తగు చర్యలు తీసుకోవాలి. (50) తమ తమ ప్రాంతాలలో ప్రాథమిక విద్యకు గల అవకాశాలను గురించి ప్రతితాలూకా విద్యాసంఘమూ, మున్సిపల్ విద్యాసంఘమూ పరిశీలించాలి. (51) తెలుగు కాక మరోభాష మాతృభాషగా గల విద్యార్థుల విద్యాబోధ విషయంలో ప్రస్తుతంవున్న సౌకర్యాలనే ఇక ముందుకూడా వుంచాలి. వారికి విద్య నేర్పే ఉపాధ్యాయులు ఈరాష్ట్రంలో శిక్షణపొందే అవకాశాలులేనిపక్షంలో యిరుగు పొరుగు రాష్ట్రాలకు వెళ్ళి శిక్షణపొందడానికి వీలుగా వారికి ఉచిత విద్యావేతనాలు (స్కాలర్‌షిప్‌లు) యేర్పాటుచెయ్యాలి. (52) ఏజన్సీప్రాంతంలోని పాఠశాలల్లో ప్రస్తుతం అమలులో వున్న ఉపాధ్యాయుల వేతనాలూ, అలవెన్సులకు ప్రమాదం వాటిల్లకుండా, ఆ పాఠశాలలన్నింటినీ విద్యాశాఖ అజమాయిషీలోకి తీసుకోవచ్చు. (53) కడపలోని అంధబాలుర పాఠశాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకొని, ఆంధ్రలో ఇతరప్రాంతాలలో కూడా యిట్టి పాఠశాలలు ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలి. (54) మూగ, చెవిటి పిల్లల విద్యకు గాను కనీసం మూడు పాఠశాలలయినా ప్రారంభించాలి. (55) పోషకులు లేని పిల్లలకూ బిచ్చగాండ్ర పిల్లలకూ విద్య నేర్పించడానికిగాను మద్రాసులోని 'బాలసగరం' వంటి వాటిని కనీసం మూడయినా ఆంధ్రరాష్ట్రంలో నెలకొల్పాలి. (56) మతి సరిగ్గాలేని పిల్లలకు విద్య నేర్పడానికిగాను కనీసం మూడు పాఠశాలలయినా ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలి. (57) ముఖ్య కార్యకలాపాలలో శిక్షణావకాశాలు కలిపించడానికి వీలుగా పాఠశాలలో క్రమమయిన టైంటేబుల్ ఏమీలేకుండా శనివారంనాడు రెండున్నర గంటలు పనిచెయ్యాలి. (58) ప్రాథమిక విద్యారంగంలో యిటీవల వచ్చిన పరిణామాల దృష్ట్యానూ, మా యీ నివేదికలోని సిఫారసుల దృష్ట్యానూ సిలబస్‌ను సవరించడానికిగాను ఒకసంఘాన్ని నియమించాలి. (59) కనీసం ప్రాథమిక విద్యా పాఠ్యక్రమం ధాలనూ, నీలయినప్పుడు ఇతరతరగతుల పాఠ్యక్రమంధాలనూ ప్రచురించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలి. రాష్ట్రమంతటా ఒకేరకమయిన పాఠ్యక్రమంధాలుండాలి. (60) మొదట, రెండు తరగతుల పిల్లలలో ఒకేఒకభాషను బోధించే పాఠ్యక్రమంధం వుండాలి. మూడవ తరగతి పిల్లలకు ఒక భాషావాచకము, ఒక లెక్కలపుస్తకమూ, లోకజ్ఞానం బోధించే పుస్తకం ఒకటీ మొత్తం మూడుపుస్తకాలుండాలి. (61) తెలుగులో కొన్ని పదముల జాబితాను తయారుచెయ్యడానికి ఒక సంఘాన్ని నియమించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. పాఠ్యక్రమంధాలను తయారుచేసే విషయంలో ఈపదాలను వాటిలో ఉపయోగించాలి. (62) (ఎ) ప్రతిస్కూలులోని ఉపాధ్యాయులకూ (గైడ్) విద్యాబోధన సూచనలనిచ్చే పుస్తకాలపెట్టు ఒకటీ, పాఠ్యక్రమంధాలపెట్టు ఒకటీ, వారు వాటిని ఉపయోగించడానికై, ఉచితంగా సప్లయి చెయ్యాలి.

(బి) మేము సిఫార్సు చేసిన కార్యక్రమాన్ని అమలు జరిపే విషయంలో ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండడానికిగాను గైడ్ పుస్తకాలనుతయారుచేయించే విషయం గురించి తగు చర్యలు తీసుకోవాలి. (63)

నారాయణానంద సరస్వతి

కర్నూలు, మే 21: శ్రీ నారాయణానంద సరస్వతిని దేవాదాయ ధర్మాదాయాల చట్టం ప్రకారం కర్నూలు ప్రాంతీయ సంఘసభ్యుడుగా ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

భారతీ (మద్రాస్)
(మింట్ స్ట్రీట్ రిజర్వేషన్ వద్ద)
నేషనల్ అడ్వెంచరీ
పీచ్చి - పుల్లయ్య (తెలుగు)
తారాగణం: ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి & జానకి,
రోజూ 3 ఆటలు:
మ॥ 2.30; సా॥ 6.15; రా॥ 9.45

ఆంధ్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మద్రాసు

ఆంధ్ర పబ్లిక్ హెల్తుసర్వీసులో 1 క్లాస్ హెల్తు ఆఫీసర్ల నియామకము

17-5-54 & 19-5-54 తేదీ ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడిన సర్వీస్ కమిషన్ వారి ప్రకటన.

పై ప్రకటన ననుసరించి యిందు వెంట ప్రకటించునది యేమనగా, ఎం.బి. బి.ఎస్. డిగ్రీగాని, అందుకు సమానమైన (స్వదేశీయ లేక విదేశీయ) డిగ్రీలు గాని పొంది యున్న వారు 1 క్లాస్, హెల్తు ఆఫీసర్లుగా నియమింపబడుటకు తగినవారని యిందు వెంట విశదపర్చడమైనది. ఈ యోగ్యతలున్న అభ్యర్థులు పైతేదీ 1954 జూన్ 15 తేదీలోగా 1 క్లాస్ హెల్తు ఆఫీసర్లుగా ఆంధ్ర, పబ్లిక్ హెల్తు సర్వీసులో నియమింపబడుటకు దరఖాస్తు చేయవచ్చును.



మద్రాసు బోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు-3.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the, Andhra Patrika Press, No 7. Thambu Chetty St. Madras.

పామర్రు కుశ్రీగోపాల రెడ్డిగారి రాక

పామర్రు, మే 18: శివాలయం నీధిలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన నిన్న బహిరంగసభ జరిగింది. శ్రీ గోపాల రెడ్డిగారు ప్రసంగిస్తూ, హరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వివరించారు. పంచవర్ష ప్రణాళిక మద్య నిషేధ సమస్యలు గురించి చెప్పారు.

గ్రామ కాంగ్రెసు తరపున తాడిశెట్టి వీరాంజనేయులు, తాలూకా కాంగ్రెసు తరపున యలమంచిలి రామకోటయ్య గార్లు, శ్రీ గోపాలరెడ్డిగారికి సన్మాపత్రాలు సమర్పించారు. యస్. వి. ప్రసాద్, జొన్నలగడ్డ, రాధాకృష్ణారెడ్డి, కొండపల్లి కృష్ణారెడ్డి, ఏలేశ్వరపు కృష్ణమూర్తి గార్లు ప్రసంగించారు. బొమ్మారెడ్డి అర్జున రెడ్డిగారు అతిథులకు విందు చేశారు.

అంతకు మునుపు శ్రీ గోపాల రెడ్డిగారి అధ్యక్షతన కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది.

శ్రీమతి తమ్మా కోటమ్మా రెడ్డిగారు శ్రీ గోపాల రెడ్డిగారికి అల్పాహార విందు చేశారు.

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సభలు

విశాఖపట్టణం, మే 19: మే 24, 25, 26 వ తేదీలలో ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభలు విశాఖ పట్టణములో జరుపుటకు నిశ్చయింప బడినవి.

24 వ తేదీన పూర్వాంధ్ర మండలం (విశాఖ, శ్రీకాకుళం, తూ. గోదావరి జిల్లాల హిందీ ప్రేమీ మండలుల సభయున్నూ, 25, 26 వ తేదీలలో 21 వ ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభయున్నూ 18 వ ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారక సమ్మేళనమున్నూ జరుగును.

హిందీ మహాసభ అధ్యక్షుడు వహించుటకు శ్రీ కొక్కొండ లక్ష్మీ నరసింహం దొరగారున్నూ, సభను ప్రారంభించుటకు హైదరాబాదు మంత్రి శ్రీ జె. సి. మేలోత్రా గారున్నూ ప్రచారక సమ్మేళన అధ్యక్షులుగ నుండుటకు ఎ. సి. కొమాక్షీ రావుగారున్నూ ప్రారంభించుటకు కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ విద్యాశాఖా కార్యదర్శి డా. శ్రీ కె. యల్. శ్రీమాని గారున్నూ అంగీకరించారు. హిందీ భాషాభిమానులు, ప్రచారకులు సభలలో పాల్గొనవలెనని కార్యదర్శి శ్రీ కోళ్ళ నాగేశ్వర శాస్త్రులుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్కాపురం తాలూకా గ్రామోద్యోగియ సభ

మార్కాపురం, మే 20: తాలూకా గ్రామోద్యోగియ మహాసభ శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయ వరణలో శ్రీ యస్. ముత్తుకృష్ణయ్యగారి అధ్యక్షతన నిన్న జరిగింది. శ్రీ పాలుట్ల వెంకటనరసింహంగారు స్వాగతమిచ్చారు. అన్నారాజు సూర్యనారాయణ, బి. వి. సుబ్బారావు ముత్తుకృష్ణయ్యగార్లుపన్యసిస్తూ గ్రామోద్యోగులు తమకోర్కెలు సక్రమంగా ప్రభుత్వ దృష్టికి తేవాలన్నారు.

గ్రామోద్యోగ సంఘకార్యాలయ భవననిర్మాణానికిగాను మార్కాపురంలో నిర్ణయించిన స్థలానికిపట్టా యిప్పించాలనీ, అనేక లెక్కలు తయారు చేయగా గ్రామోద్యోగియులకు ప్రత్యేక అలవన్సు నివ్వాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఫిర్కా కేంద్రాలలో సేల్యాండ్ రెవిన్యూ కేంద్రాలు యేర్పాటుచేయాలని అభ్యర్థించారు. మోటకట్ల నాజర రెడ్డిగారు వందనసమర్పణచేశారు.

11 గురు గీతపనివాళ్లకు ఏడాది శిక్ష

మచిలీపట్నం, మే 21: మద్యనిషేధచట్ట నిబంధనలను అతిక్రమించినందుకుగాను, బందరు తాలూకా రామారాజుపాలెంలో అరెస్టుకాబడిన 8 గురు మాజీ గీతపనివాళ్లకు ఒందరు అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు గారు తలా సం॥ రం కఠినశిక్ష విధించారు. 18 వ తేదీన మల్లంపల్లిగ్రామంలో యిదే నేరానికి అరెస్టు కాబడిన ఆరుగురు మాజీ గీతపనివాళ్లకు తలా సం॥ రం కఠినశిక్ష విధించారు.

సంతాన స్వామికి 'అరదండ' యోగం

మైసూరు, మే 28: గుడ్డివాళ్లకు చూపు, కుంటివాళ్లకు కాళ్లు, పిల్లలు లేనివాళ్లకు పిల్లల్నూ ఇవ్వగలనని చెప్పిన ఒక పంతొమ్మిదవ సాములవారికి నేడు పోలీసుల చేతిలో అరదండయోగం ప్రాప్తించింది.

ఈ రూటలనునమ్మిన ఒక అమాయక స్త్రీ తనభర్తకు చూపు, తనకు సంతానం ప్రసాదించవలసిందిగా అతడిని వేడుకొన్నది. అప్పుడా దన్యాసి ఆమెను తనదుపంలో ఒకగదిలోకి తీసుకుని వెళ్ళి ఏదో ఒకతీర్థాన్ని ఇవ్వగా ఆమెకు అపస్మారకస్థితి ఏర్పడింది.

ఈలోగా ఆమెబంధువులు ఫిర్యాదు చేయగా పోలీసులువచ్చి ఆ సన్యాసి నుతాన్ని సోదాచేయగా, ఒకమత్తుమాత్రే యంపినా, దొరికింది. న్యాయమూర్తివారు సిటీ మేజస్ట్రేటువద్ద హాజరు పరచబడినారు.

సిద్ధవటం తాలూకా వ్యవసాయాభివృద్ధి

వ్యవసాయ దారుల సంఘ అభ్యర్థన

ఒంటిమిట్ట, మే 16: తాలూకా వ్యవసాయదారుల సంఘ కార్యవర్గం నిన్న యిచటసమావేశమై సిద్ధవటం తాలూకాలో వ్యవసాయాభివృద్ధికయి ప్రభుత్వానికి దిగువసూచనలు చేశారు. శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

భాకరా పేటవద్ద చెరువునిర్మించవలెను. ఒంటిమిట్ట చెరువుకు చెయ్యేటి నీరువచ్చు వరవకాల్వ త్రవ్వవలెను. అంచనాలు తయారైన వనే శ్వరం చెరువు చెకలకుంట చెరువు వరవకాల్వ పనులు త్వరలో ప్రారంభింపవలెను. పెన్నానదినుంచి గురుగుంట్ల పల్లె మీదుగా తీయుబందర్లపల్లె కాల్వ, ఎప్పరాలమీదుగా బోవు దొంగలసానికాలువను పునః పరిశీలించవలెను. కడప నుంచి పల్లెలమీదుగా సిద్ధవటంవరకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలి. లింగాలవారి చెరువు త్వరగా పని ప్రారంభించవలెను. వ్యవసాయ పరికరాలు కొనుటకు ¼ వంతు సబ్సిడీగాను, ¾ వంతు వడ్డీలేని అప్పుగాను సంవత్సరం వ్యవధిలో యివ్వాలి. జాతీయ విస్తరణ ప్రణాళికలో యీ తాలూకాను చేర్చవలెను. సిద్ధవటంకు పశ్చిమదిక్కున వ్యవసాయాభివృద్ధి కేంద్రాలు నెలకొల్పాలి. రాజంపేట తాలూకాలో బాదంగెడ్డె ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలి.

మదనపల్లి తాలూకాలో మలేరియా వ్యాధి

మదనపల్లి, మే 20: ఈ తాలూకాలో మలేరియా వ్యాధి అరికట్టబడిందని, కొత్తగా ఏమీలేదనీ, మలేరియా నిపుణుడు చేసిన ప్రకటన నిరాధారమని శ్రీ కొండ నరసింహారెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

మలేరియాదళం మారుమూల గ్రామాల్లోకి పోవడం లేదనీ, అసలు దళం రావడమే అవసరమైనదనీ, వ్యాధిపీడిత ప్రాంతమంతా పరిశీలించనిదే నిర్మూలాలు చేయరాదనీ, సత్వరమే అన్ని ప్రాంతాలకూ సహాయ మందకేయాలనీ ఈ ప్రకటనలో వారు కోరారు.

కంపోస్టు ధరలు

కమిటీల రద్దుకు వుత్తర్వు

తిరుపతి, మే 21: కంపోస్టుకు సరియైన ధరలు నిర్ణయించేందుకుగాను 1950 లో యేర్పాటుచేయబడిన స్థానిక కమిటీలను రద్దుచేస్తూ ప్రభుత్వం వుత్తర్వులు జారీచేసింది. అయితే, మున్సిపాలిటీలు, పంచాయితీలు, తాము తయారుచేసిన కంపోస్టును బహిరంగ వేలంద్వారా కొద్దికొద్దిగా అమ్ముకోవచ్చు.

పోలీసుస్టేషన్లకింద వున్న గ్రామాల మార్పు

కర్నూలు, మే 21: ఒంగోలు తాలూకా కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌కు చెందిన వెల్లూరును ఒంగోలుతాలూకా పోలీస్ స్టేషనుకూ, టంగుటూరు పోలీసు స్టేషనుకు చెందిన రాజుపాలెమునుకొత్తపట్నం పోలీస్ స్టేషనుకూ 1954 జూను మొదటితేదీనుంచీ మార్చుతూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. ఈ రెండు గ్రామాలూ గుంటూరు జిల్లాలోని ఒంగోలు సర్కిల్ లో వున్నవి.

జైళ్లను సందర్శించే అనుమతి

కర్నూలు, మే 21: సొంత ఖర్చుల మీద జైళ్ళనుచూచే పరతుమీద సబ్ జయిళ్లతో సహా రాష్ట్రంలోని జైళ్ళన్నింటినీ సందర్శించడానికి వి. సి. కమలనాథన్‌గారికి అనుమతి ఇస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. 1954 జూను 4 వ తేదీనుంచి రెండేళ్ళపాటు ఆయనకు ఈ అనుమతిఉంటుంది.

సెలవులలో న్యాయమూర్తుల నియామకం

కర్నూలు, మే 21: హైకోర్టును సంప్రదించినమీదట నిశాఖ జిల్లా శ్రీ కొకుశం సబార్డినేట్ జడ్జి కోర్టులో 1954 ఏప్రిల్ 26 వ తేదీనుంచి వేసవి సెలవుల్లో పనిచేయవలసిన న్యాయమూర్తుల సంఖ్య ఒకటిగా నిర్ణయిస్తూ ఆంధ్రప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. వేసవి సెలవుల అనంతరం ఆ కోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు పనిచేస్తారు. చిత్తూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో వేసవిసెలవుల్లో ఒక్క న్యాయమూర్తి పనిచేస్తారు. వేసవిసెలవుల అనంతరం ఆ కోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు పనిచేస్తారు.

దళము-సమావేశాలు

ఈ నెల 28, 29 తేదీలలో ప్రభాకరపరిశోధకమండలి, యోగమిత్రమండలి వార్షిక సమావేశాలు, కృష్ణాజిల్లా ముక్కొల్ల గ్రామంలో జరుగనున్నవని శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణ, విస్సా అప్పారావు, విశ్వేశ్వరనాథ సత్యనారాయణ, భోవరాజు వెంకట కృష్ణరావు ప్రభృతులు పాల్గొంటారని శ్రీయుతులు వేటూరు శంకరశాస్త్రి, కొత్త రామకోటయ్యగారలు వ్రాస్తున్నారు.

శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి 15 వ వర్ధంతి మే 26 వ తేదీ బుధవారం ఉదయం రాజమహేంద్రవరం ప్రాంతంలో జరుగుతుంది.

హైద్రాబాద్ విభజన

కూడదని కొందరి నివేదిక

హైదరాబాదు, మే 22: హైదరాబాదు రాష్ట్రాన్ని ఇప్పుడున్నట్లే వుంచాలనీ, విశాలాంధ్ర భాషారాష్ట్రాలు నిర్మించరాదనీ రాష్ట్రాల పునర్విభజన సంఘానికి ఒక నివేదిక సమర్పింపబడింది.

దీనిమీద డాక్టర్ కల్లల్ కె. ఎన్. వాఖ్రే, మందుముల రామచంద్రరావు (ఈయననుక ఆంధ్రమహాసభ అధ్యక్షుడుగా వున్నారు) 'ముస్లీ రెడక్షన్' సంపాదకుడు వాసుదేవరావు, 'సమాజ్' సంపాదకుడు జలాలుద్దీన్, ప్రభృతులు 11 గురు మాత్రం సంతకాలు చేశారు. రాష్ట్రాల పునర్విభజనాని కిది సమయం కాదట. అందువల్ల కొత్త సమస్యలు దభవిస్తాయట. సెమ్మదిగా ఎప్పుడైనా, ఆర్థికపరిపాలనా సౌకర్యాలదృష్ట్యా ఈ పునర్విభజనం అవసరమని అనిపించేటట్లయితే, అప్పుడుకూడా సంకుచితమైన భాషాసామ్యాలు ఆధారంగాకాక, భౌగోళిక సహజ సరిహద్దులు, ఆర్థిక సౌష్ఠవం ఆధారంగా జరగాలట. ఈ విధంగాచేస్తే అంటే నదులు, కొండలు మొదలైన సహజసరిహద్దులు ఆధారంగా రాష్ట్ర పునర్విభజనం జరిగితే దేశంలో ప్రస్తుత 27 రాష్ట్రాలకు బదులు డజనుకుమించకుండా రాష్ట్రాలు ఎర్పడుతాయట.

హైదరాబాదు ఉనికిని ఆ సభ జాహీవంశం భవిష్యత్తుకు ముడిపెట్టరాదనీ, రాజవంశాలు వస్తూపోతూవున్నా దక్కన్ ఆదేశపు ఒకటిగానే వున్నదనీ, పోలీసుచర్య తర్వాత విచిత్రమైన 'విజయ' భావం వల్ల సంస్థానం చాలా నష్టపోయిందనీ, సంస్థానాన్ని విడగొట్టటం జరిగితే ఈ భావం ఇంకా హెచ్చి, ఇరుగుపొరుగు రాష్ట్రాలలో చేరే ప్రజలకు చాలా ఆశాభంగం కలుగుతుందనీ, నైసర్గికంగా ఏకరకమైన శీతోష్ణస్థితి కలిగి వుండటమేకాక, రాజకీయంగా దక్కన్ అంతా ఎప్పుడూ ఏక పరిపాలన కిందే వున్నదని, మనకు తెలిసిన 2 వేల ఏండ్ల చరిత్రలో 1600 ఏండ్లు హైదరాబాదు ఏక ప్రాంతంగా వున్నదనీ కూడా వారు తమ నివేదికలో తెలిపారు.

మహారాష్ట్రుల కోరిక

హైదరాబాదురాష్ట్రాన్ని విడగొట్టి బొంబాయినగరంతో సహా సంయుక్త మహారాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని లాతూరులో జరిగిన మరాఠ్వాడా సాహిత్య పరిషత్తు సమావేశానికి అధ్యక్షత వహించిన డి. కె. కేల్కర్ అన్నారు. అట్లా జరిగితే ప్రజల చిరకాంక్షితం నెరవేరుతుందన్నారు.

కేరళ రాష్ట్ర ఆవశ్యకత

ఎర్నాకుళం, మే 22: తిరుకొచ్చిరాష్ట్రం ఇప్పుడున్నవిధంగా వుండటం ప్రజల సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ భ్యుదయానికి హానికరమనీ, మద్రాసులోని మలబారుజిల్లాను ఈరాష్ట్రానికి కలిపి కేరళరాష్ట్రంగా రూపొందించటం అవసరమనీ ఈ రాత్రి ఇక్కడ జరిగిన పౌరసభలో తీర్మానించారు. ఈ తీర్మానాన్ని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘానికి పంపనిశ్చయించారు.

మధ్యభారత్ పునర్నిర్మాణ సలహా సంఘం రా. పు. సంఘానికి సమర్పించిన నివేదికలో, ఇప్పుడు దేశంలోని రాష్ట్రాలు చాలా పెద్దవిగా వుండి పరిపాలనకు అసౌకర్యంగా వున్నదనీ, లక్ష. మైళ్ళ వైశాల్యం, రెండు కోట్ల జనాభా వుండే చిన్న చిన్న రాష్ట్రాలు ఏర్పడటం అన్నిందాలా సౌకర్యంగా వుంటుందనీ సూచించారు.

సికింద్రాబాదు రైల్వే ప్రెస్ పనివారి సమ్మె

హైదరాబాదు, మే 22: సికింద్రాబాదులోని కేంద్ర రైల్వే ప్రెస్సు ఉద్యోగులు సుమారు 200 మంది 17-వ తేదీనుంచీ సమ్మెచేస్తున్నారు. ప్రెస్ సూపరింటెండెంటు నియామక విషయంలో చాలాసీనియరు ఉద్యోగి అర్హతను అలక్ష్యం చేసినందుకు నిరసనగా ఈ సమ్మె సాగుతున్నదని తెలిసింది.

సింగరేణి గని కార్మికులు

నిర్వాహకులచే పరీక్షా దినాల ఏర్పాటు

సికింద్రాబాదు, మే 22: ఇటీవలసింగరేణిగ్రూపు బొగ్గుగనులలో సమ్మె ముగిసిన పిదప నిర్వాహకులు కొన్ని "పరీక్షా దినాలు" యేర్పాటు చేశారు. ఉత్పత్తియులమధ్య సుహృద్భావం వున్నప్పుడు గనులలో వుత్పత్తి ఎలా వుంటుందో చూచుటమే వారి వుద్దేశ్యం. సగటు వుత్పత్తి యిచట 100 కి 17 వంతులు.

హైదరాబాదు సంస్థానంలోవున్న యిచటి బొగ్గుగనుల కార్మికులకు ఒక్క అస్పాసులో తప్ప మరెక్కడా సుట్టు పట్ల ఇటువంటి అవకాశం లభ్యమవుతున్నది. ఉత్పత్తిని పెంచవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

తోళ్ళ పారిశ్రామికుల అభివృద్ధికి సూచనలు

అనంతపురంజిల్లా చర్మకార కాంగ్రెసు అభ్యర్థన

గుంతకల్లు, మే 16: అనంతపురం జిల్లా చర్మకార కాంగ్రెసు మహాసభ గుంతకల్లు హరిజన బాలుర హాస్టలు నందు ఆంధ్రరాష్ట్ర చర్మకార కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంగళగిరి పరవస్తుదాసుగారి అధ్యక్షతన జరిగినది. సభకు జిల్లాలో పలుప్రాంతములనుండి మూడువందలమంది హాజరైనారు. మహాసభను అఖిలభారత చర్మకార కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ డి. గోవిందదాసుగారు ప్రారంభించారు. సభలో ప్రముఖ చర్మకార కాంగ్రెసు నాయకులు శ్రీ కూర్మయ్యగారు, దేవపుత్రిగారు, లాలెప్పగారు సుంకప్పగారు ఉపన్యసించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యం. రాజారామ్ గారు తోళ్ళ పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వమువారు గావించుచున్న కార్యక్రమములను గురించియు, గుంతకల్లులోని తోళ్ళ ప్రదర్శన కేంద్రంలో శిక్షణ పొందు విద్యార్థులకు 12 రూపాయల నుండి 20 రూ॥ వరకు విద్యార్థి వేతనము అభివృద్ధిచేసిన ఉత్తర్వులను గురించియు ప్రసంగించారు. 1954వ సంవత్సరం తోళ్ళ పారిశ్రామికులకునూతన శకము ఆరంభమైనదనియు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొని, చర్మకారులందరు. సత్వర కార్యాచరణమునకు పూనుకోవలయుననియు సంఘీయులను మేలుకొలిపి సమావేశమునకు హాజరైన ప్రతినిధులకు స్వాగతము చెప్పారు. అధ్యక్షులవారు తోళ్ళ పారిశ్రామికుల అభివృద్ధికి సూచనలన్నియు తెలియజేశారు. గవర్నమెంటువారికి పథకం సమర్పించుటకు కమిటిని నియమించారు. తీరువాత కార్యకర్తలు ఫోటో తీయించుకొన్నారు. రాత్రి ఎనిమిది గంటలకు సమావేశమై యీ క్రింది తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆంధ్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము వారు తోళ్ళ పారిశ్రామికులకుగాను డబ్బు కేటాయించినందులకు మిక్కిలి అభినందించారు. జాతీయ ప్రభుత్వము తరతరాలుగా నెనుకబడిన తోళ్ళ పారిశ్రామికులకుగాను ప్రత్యేక అభివృద్ధికి ప్రాధాన్యతయిచ్చి, శాసనము చేయించినందుకు యీ సభవారు ప్రభుత్వమునకు అండగా వుండుటకు తీర్మానించారు.

గుంటకల్లు, రాయదుర్గం, పెద్దపప్పూరు గ్రామాలలో టాన్‌నరీలను స్థాపించవలయునని కోరారు. కొనకొండ్ల, అనంతపురం ధర్మవరం, ఉరవకొండ గ్రామాలలో తోళ్ళ పారిశ్రామికులకు సహకార సంఘాలు స్థాపించవలసినదిగా అభ్యర్థించారు. గుంతకల్లులో ఎముకల ఫ్యాక్టరీ స్థాపించవలసినదిగా కోరారు.

ప్రదర్శన శిబిరాల సంఖ్య సంచార రెండు నుంచి నాలుగు వరకు పెంచవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తిరుపతి గోవిందరాజ స్వామి ఉత్సవాలు

తిరుపతి, మే 19: గోవిందరాజస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగి నిన్నటితో సమాప్తమైనవి. తిరుమల నుండి ప్రత్యేకంగా తెచ్చిన నగలతో స్వామి విగ్రహాన్ని అలంకరించారు. రథంగూడా చక్కగా అలంకరింపబడింది.

ఉరాళీలకు విజ్ఞప్తి

మదరాసు, మే 22: మదరాసు కలెక్టరు శ్రీయస్ యస్ అరుణాచలంగారు మనేజర్, మరి రాజా వెంకటగిరి సత్రముల ట్రైరక్టరులబోర్డు అధ్యక్షుని హోదాలో మనేజర్ సత్రము మనుభాగా అభివృద్ధిపరచి చక్కగా నిర్వహింపబడునట్లు ప్రజలు బాధ్యముగా విరాళాలు యివ్వవలని కోరుతున్నారు. ఈ సంస్థను వీడలు దీర్తకాలరోగులు మరుగునలి మొదలైనవారికి శరణాలయముగా చేయు ఉద్దేశ్యమున్నట్లు వారు తెలియజేస్తున్నారు. విరాళాలు గౌరవ కార్యదర్శి కోశాధికారి మనేజర్ మరి రాజా వెంకటగిరి సత్రములు రాయపురం మదరాసుకు పంపవచ్చును.

టిక్కెట్టు లేని ప్రయాణీకులు

3500 రూపాయలు జరిమానాల వసూలు

ఒంగోలు, మే 17: ఈ నెల 5 నుంచి 15 వరకు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ యస్. ఆర్. కల్యాణరామన్, ప్రాంతీయ ట్రాఫిక్ సూపరింటెండెంటు డి. బి. పటేల్ గార్లు సిబ్బందితో దాడిచేసి టిక్కెట్టులేని 1500 మంది పట్టనుంచి మొత్తం రు 3500 లు అదనపు ఛార్జీకింద వసూలుచేశారు. తినుబండారాలు, మున్నగునవి అమ్ముకు నేవారిపైన టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారి పైన, బిచ్చగాళ్ళపైనమొత్తం 400మందిపై కేసులుపెట్టారు. అమ్ముకునేవారికి 3 నెలల వంతున, బిచ్చగాళ్ళకు 25 నుంచి 21 రోజులు కఠినశిక్ష, యింకా కొందరికి జరిమానాలు విధించబడినవి.

దక్షిణరైల్వే చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టరు శ్రీ పులిరామమూర్తిగారి అధ్వర్యాన 26 మంది టికెట్ ఎగ్జామినర్లు యీ దాడిలో పాల్గొన్నారు.

యానాంగూండాల దౌర్జన్యం

ఇంజరం పంచాయితీ అధ్యక్షునికి తీవ్రగాయాలు

కాకినాడ, మే 20: ఇంజరం పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ వి. ఆదినారాయణరాజు (చిట్టిరాజు) గారు యానాం వంతెనవద్ద 18 తేదీ రాత్రి జరిగిన విలీనీకరణ సభలో పాల్గొని సైకిలుపై తిరిగి యానాంమీదుగా ఇంజరం గ్రామమునకు వెళ్లుచుండగా యానాం గూండాలు ఆయనను దారి తప్పించి కర్రలతో బాది తీవ్రంగా గాయపరచారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. సాంబమూర్తిగారు స్వయంగా దర్యాప్తు చేయిస్తున్నారు.

కడప జిల్లాలో జాతీయ పొదుపు పత్రాల స్కీము

కడప, మే 21:

క్రింది వుద్యోగుల సహకారం సరిగా లేనందున మార్చి 31తో అంతమైన మూడు మాసాల్లోను నేషనల్ సేవింగ్స్ స్కీము పత్రాలు ఎక్కువగా ఖర్చు కాలేదని జిల్లా ఆర్గనైజరు శ్రీ వెంకట రమణగారు యిటీవల కలెక్టరు గారి అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో చెల్లడించారు.

1953-54 సం॥లో రు 7 లక్షలు ప్రోగు చేయవలసి వుండగా నేషనల్ సేవింగ్స్, లైబ్రరీ సేవింగ్స్ డిపాజిట్ల క్రింద రు 243215లు మాత్రమే వచ్చినవనీ, అందుచే తాలూకా వారిగా నిర్ణయించి తహశీలుదార్లకు ఆదేశాలివ్వాలని కోరారు.

వయోజన విద్యాశిక్షణ

కడప, మే 21: ప్రభుత్వ మాధ్యమిక శిక్షణ పాఠశాలలో మొన్న వయోజన విద్యా శిక్షణ తరగతులను శ్రీమతి డి. యస్. లీలావతి కోల్ గారు ప్రారంభించారు. ఈ తరగతులు 45 రోజుల పాటు నిర్వహింపబడుతాయి 17 మంది శిక్షణ పొందుచున్నారు. శ్రీమతులు సౌభాగ్యం, సుందరమ్మాళి హెచ్. యస్. పాల్ గార్లు యీ కేంద్రం నడుపుతున్నారు.

శ్రీమతి లీలావతి ప్రసంగిస్తూ వయోజన విద్య ఆవశ్యకత, ప్రాధాన్యత వివరించారు. శ్రీమతి సౌభాగ్యంగారు వందనమర్పించారు.

రేడియో

మంగళవారం, మే 25

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 మద్రాస్ (బి) వలె 7-30 మద్రాస్ వలె 8 ఆంగ్ల వా.

మ॥ 1 మద్రాస్ (ఎ) వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 మద్రాస్ (బి) వలె. 2-15 హిందీ పాఠం.

సా॥ 4 గానసుధ. 5-30 మేడూరి సత్యజ్ఞాన ప్రసూనాంబ వీణ. 6 సంగీత శిక్షణ. 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతము 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 గీతావళి. వింజమూరి లక్ష్మి. 7-30 వాద్యబృందం 7-45 హిందీనాటిక 8 మేడూరి జ్ఞాన ప్రసూనాంబ వీణ. 8-30 ముణికొండ కమలాదేవి 9 ఆంగ్ల వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 ఎస్. వీరరాఘవన్ 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 ఎస్. వి. సుందరరాజన్. 1 మహిళామండలి. 1-30 గీతమంజరి. 1-40 హిందీ వా. 1-50 గానమంజరి. 2 తమిళ వా. 2-10 మద్రాస్ (బి) వలె 2-15 హిందీ ప్రసంగం 2-30 తమిళ కార్యక్రమం 4 మద్రాస్ (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం 5 30 టి. ఎస్. నారాయణరావు (వ) 6 ఆంగ్ల వా॥ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 ఎస్. రామనాథన్ 7 రామనాటకం 7-15 తమిళ వా॥ 7-30 తమిళ ప్రసంగం 7-45 తిరుచివలె 9- ఆంగ్ల వా॥ 9-15 హిందీ వా॥ 9-30

మద్రాస్ బివలె 10- వాద్య సంగీతం (8) 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ బి: ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయం సంగీతం 7-30 మద్రాసు ఎవలె 12- కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాస్ ఎవలె 1- గీతమంజరి 1-30 ఆంగ్ల వా॥ 1-40 గీతమంజరి 1-50 తెలుగు వా॥ 2 సారంగి 2-30 మద్రాస్ ఎవలె. సా॥ 4 ఆర్. సరస్వతి 4-30 మద్రాస్ ఎవలె 5-30 ఎవలె 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలిత గీతం 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 గీతావళి వింజమూరి లక్ష్మి 7-30 పంచవర్ష ప్రణాళిక: సహకారము. (ప్రసంగం) నరసింహదేవరి సత్యనారాయణ 7-45 మద్రాసు (ఎ) వలె 9-15 తమిళ నాటిక 9-30 పురాణం సుబ్రహ్మణ్య శాస్త్రి 10 మద్రాసు (ఎ) వలె 10-30 ప్రసారసమాప్తి.

హైద్రాబాద్

ఉ॥ 6-55 సుప్